హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

ఆంధ్రసచిత్ర వారపత్రిక

ప్రతి శుక్రవారం కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్యచిత్రాలతో, రాజకీయ వార్తలతో వెలువడుతున్నది. తప్పక చదవండి

ఉదయం

హైదరాబాదు

సోమవారం

19-5-1975

THE ANDHRA PATRIKA

Regd. H/ HD-231

304502

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62

సంచిక: 47

పుటలు: 6

వెల: 25 పైసలు

అమెరికా ఆసక్తులకు దెబ్బ తగిలితే శత్రువును నాశనంచేస్తాం: ష్లీసింగర్

వాషింగ్టన్, మే 18: అమెరికా ఆసక్తులపై ఎవరైనా బాహాటంగా దెబ్బతీస్తే శత్రువును సర్వనాశం చేస్తామని అమెరికా రక్షణమంత్రి శ్రీ జేమ్స్ ష్లీసింగర్ ఒక యింటర్వ్యూలో హెచ్చరించారు. అరబ్‌దేశాలు మరోసారి నూనె సరఫరాలపై ఆంక్షవిధిస్తే అమెరికా ఆన్ సైనిక బలాన్ని వినియోగించగలదని కూడ ఆయన అన్నారు.

దక్షిణ కొరియాపై ఉత్తర కొరియా దాడి చేస్తే అమెరికా ఏమిచేయగలదన్న ప్రశ్నకు సమాధానంగా రక్షణమంత్రి, అమెరికా తన బాధ్యతలను నిర్వహించగలదన్నారు వియత్నాంలో వలె శత్రుదాడులను నిరోధిస్తూ కాయాపాన వేయటం జరుగక పోతే, శత్రువుల ఆయువు పట్టును దెబ్బతీసి, వాని సైనిక దళాలను సర్వనాశనం చేస్తామనీ వియత్నాంలో నేర్చుకున్న పాఠాలలో యిది ఒకటనీ ఆయన అన్నారు.

ఈశాన్య ఆసియా, కొరియా, జపాన్‌ల ఎడల అమెరికా బాసలకు ఎంతమాత్రం భంగం వుండదని ఆయన అన్నారు.

కంబోడియా నుండి అమెరికా తన నౌకాకు పిడిపించుకున్న సందర్భంలో జరిగిన ఈ యింటర్వ్యూలో శ్రీ ష్లీసింగర్ ఇకపై అమెరికా ధైర్య సాహసాలతో కూడిన విధానాన్ని అనుసరించగలదని, వియత్నాం అనుభవం పాఠాలను భవిష్యత్ సంఘర్షణల విషయంలో గుర్తుంచుకోగలదనీ అన్నారు.

మరో సారి నూనె ఆంక్షలు విధించబడితే అమెరికా ఆర్థిక, రాజకీయ సైనిక చర్యలకు పూనుకోవచ్చని ఆయన సూచించారు.

రష్యాతో నిరుద్రిక్త పరిస్థితిని పాటించంటే అమెరికా సైనిక శక్తి తగుదల సోవియట్ సైనిక శక్తి పెరుగుదల దోరణి అరికట్టబడాలని ఆయన సూచించారు.

అమెరికా రక్షణ మంత్రి ప్రసంగం హెచ్చరికలతో కూడి వున్నా సెనెట్‌లో మెజార్టీ గల డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు మైక్ మాన్స్‌ఫీల్డ్ ఒక టెలివిజన్ గొష్ఠిలో ప్రసంగిస్తూ అమెరికా ప్రభుత్వం దక్షిణ వియత్నాం కంబోడియాలలో ఏర్పడ్డ సూనన ప్రభుత్వాలను గుర్తించాలని తాము విశ్వసిస్తున్నట్లు చెప్పడించారు.

'దుమ్ములగొండి' కథ: పట్టుకున్నది సాధుపుంగవుడినట

శ్రీనగర్, మే 18: దుమ్ములగొండి చర్మం తొడుక్కుని చిన్న పిల్లల్ని అమాంతం ఎత్తుకుపోయి రక్తం పీల్చేస్తున్నదని రైల్వే పోలీసులు పట్టేశారని రెండు మూడు రోజుల క్రితం వచ్చిన వార్త సంచలనాన్ని సృష్టించింది. అయితే ఇతను ఏమాత్రం ప్రమాదకరమైన మనిషికాదని, రైల్వే స్టేషన్ సమీపంలో బిచ్చం అడుక్కుంటూ బ్రతికేవాడని రైల్వే పోలీసులే ఇప్పుడు తెలిపారట. ఈ సంగతి జిల్లామేజిస్ట్రేటు శ్రీ ఎం. సైదుల్లా నేడు తెలిపారు.

ఇతను రైల్వే స్టేషన్లో ఒక పిల్లను తలి ఒడిలోంచి ఎత్తుకుపోతూవుండగా పట్టుకున్నామని, అతని దగ్గరదుమ్ముల గొండి చర్మం కూడా దొరికిందని పోలీసులే ఇంతకుముందు తెలిపారు.

పలుచోట్ల నిషా విభాగం దాడులు

హైదరాబాదు, మే 18: బోధన్ నిషా విభాగం దాడుల్లో నిజామాబాదుజిల్లాలోని వలాంపల్ వెంకటేశ్వర రైసుమిల్లునుండి రు 10,000 విలువచేసే ధాన్యం, బియ్యం పట్టుకున్నారు మిల్లు యజమాని నాగేశ్వర రావును అరెస్టుచేసి కేసుపెట్టారు.

నిజామాబాదునుంచి మహారాష్ట్రకు రు 1,650 విలువగల బియ్యం స్మగ్లింగ్ జరిగిందన్న దొంగరవాణా చేస్తుండగా స్థానిక నిషా విభాగం రవాణాదారన్ను అరెస్టుచేసి సైకిళ్లను, బియ్యాన్ని వశపరచుకున్నారు.

విశాఖపట్టణం జిల్లా కాకీలుగ ప్రాంతంలో దాడుల్లో రు 31,822 బియ్యం, ధాన్యం పట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాల వెంకటరమణయ్య, మరో నలుగురిని అరెస్టు చేసి కేసులు పెట్టారు.

కర్నాటకలో ప్రతిపక్షాల సంఘటన

బెంగుళూరు, మే 18: రానున్న సాధారణ ఎన్నికలలో కర్నాటకలోని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలైన సోషలిస్టు కాంగ్రెస్, జనసంఘం, సోషలిస్టు పార్టీ, డి. ఎం. కె., మార్క్సిస్టు, ఆర్ పి ఐ, స్వతంత్ర పార్టీలు కలిసి ఒక కనీస కార్యక్రమం ప్రాతిపదికన కాంగ్రెస్‌తో పోటీ చేయాలని నేడు అంగీకరించాయి. వీలయితే ఒకే ఎన్నికల చిహ్నం కూడా ఏర్పాటు చేసుకోదలిచాయి.

ఈ పార్టీల నాయకులు నేడు శ్రీ జయప్రకాశ్ నారాయణ సమక్షంలో సమావేశమై రహస్య మంతనాలు జరిపి ఈ నిర్ణయానికి వచ్చాయి. ఈ సమావేశం గంట సేపు జరిగింది. బి. ఎల్. డి. కూడా రాష్ట్ర స్థాయిలో వారితో కలసి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేక పోటీ చేయడానికి అంగీకరించింది

ఈ పార్టీల రాష్ట్ర విభాగాలు బాలీయ స్థాయిలో ఇలాంటి కలయిక' సాధించేందుకు తమ తమ పార్టీల అధిష్ట సభ్యులు మీద వత్తిడి తీసుకురావాలన్న సూచన ఒకటి ఈ సమావేశంలో చేయబడింది.

రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఈ సమావేశం ఏర్పాటు చేశారు జాతీయ స్థాయిలో ఈ పార్టీల నాయకులలో ఆయన ఇదివరకే ఈ విషయమై చర్చలు జరిపి ఉన్నారు.

హైదరాబాద మే 18: 1854 నుంచి భారత తపాలా బిళ్లల చరిత్రను తెలిపే తపాలా బిళ్లల ప్రదర్శన నిన్న అలక్ నగర్ లోవున్న నగర కేంద్ర గ్రంథాలయంలో ప్రారంభమయింది.

పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి శ్రీ అఫాషాహి. అదనపు విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎస్. షానవాజ్, భారత విదేశీవ్యవహారాలశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను ఈనెల 16 న న్యూఢిల్లీలో కలుసుకున్నారు. భారత విదేశాంగ కార్యదర్శి కేవల్‌సింగ్ గూడా చిత్రంలో వున్నారు

విద్యా బోధనకు అనువైనది హిందీ ఒక్కటే: నూరుల్ హసన్

న్యూఢిల్లీ, మే 18: ఇంగ్లీషులో విద్యాబోధన జరుగుతూంటే ఇప్పుడు విద్యార్థులకు అర్థంకావడం లేదని, అందువల్ల విద్యాబోధన హిందీలో జరగడం మంచిదని విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ చెడిక్కడ అన్నారు. ఇంగ్లీషుస్థానేబోధనా భాషగా హిందీతప్ప దేశంలోని ఏ ఇతరభాషా పనికిరాదని ఆయన అన్నారు. ఇంగ్లీషు స్థానే హిందీ గాని, మరో భాషనుగానీ బోధనా భాషగా పెట్టాలా అన్నది ప్రస్తుతం ప్రశ్నకాదని, ఈ సమస్య ఇంతకుముందే పరిష్కారం అయిపోయిందని, సందర్భోచితంగా అర్థం సరిగ్గా వచ్చే విధంగా ఉన్నతస్థాయిలో విద్యాబోధనకు చక్కగా పనికి వచ్చేట్లు ఈ భాషను ఎలా అభివృద్ధి చేయాలి అన్నదే ప్రస్తుతం పరిష్కరించ వలసిన సమస్యనని మంత్రి అన్నారు.

దేశంలో వున్న 9 కోట్ల మంది స్కూలు విద్యార్థులకు ఇంగ్లీషులో విద్యాబోధించడం సాధ్యం కాదని, అంతమంది విద్యార్థులకు ఇంగ్లీషు ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడం అసలేరే సాధ్యం కాదని ఆయన అన్నారు. హిందీ ప్రజల భాషగనుక ఈ భాషద్వారా మాత్రమే వైద్య విజ్ఞాన సాంకేతిక రంగాలలో ఆధునిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు సరదా జేయడం సాధ్యపడుతుందని ఆయన అన్నారు.

నాగరి ప్రచారణి సభవారు డా. శ్యాం సుందర్‌దాస్ శతజయంత్యుత్సవాల సందర్భంగా 'విద్యాబోధనా భాషగా హిందీ' అనే అంశాన్ని ఏర్పాటు చేసిన సదస్సులు ముఖ్య అతిథిగా పాల్గొంటూవిద్యామంత్రి పై విధంగాఅన్నారు. ఈ సదస్సులో రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి న్యాయశాఖామంత్రి డా. నరోజినీ మహిషి కూడా పాల్గొన్నారు.

వాతావరణం

హైదరాబాదు, మే 18: జంటనగరాలలో ఈరోజుఅత్యధికఉష్ణోగ్రత—104డిగ్రీలు, అత్యల్ప ఉష్ణోగ్రత —— 84 డిగ్రీలు, గాలిలో తేమ —— 18 శాతం. వర్షపాతం లేదు.

రేపు ఆకాశం కొంత మబ్బులతో క్రమ్ముకుని ఉంటుంది. పగటి ఉష్ణోగ్రతలో మార్పు ఏమీ ఉండదు.

జైపూర్‌లో రైల్వేఉద్యోగుల ఫెడరేషన్ వార్షిక సభలు

అజ్మీర్, మే 18: అఖిల భారత రైల్వే ఉద్యోగుల ఫెడరేషన్ వార్షిక సమావేశం మే 26 నుండి 29 వరకూ జోధపూర్‌లో జరుగుతుంది. శ్రీ జయప్రకాష్ నారాయణ్ ప్రారంభిస్తారు. శ్రీ జార్జ్ ఫెర్నాండెస్ అధ్యక్షత వహిస్తారు.

కేంద్ర మంత్రిత్వాల బడ్జెట్లలో కొత్త పద్ధతి

న్యూఢిల్లీ, మే 18: కేంద్ర మంత్రులందరూ తమ తమ మంత్రివర్గాలకు సంబంధించి మొట్టమొదటిసారిగా 1975—76కు గాను "సాధ్యాసాధ్యాల బడ్జెటు" రూపొందించారు. ప్రతి మంత్రివర్గం తమ లక్ష్యాలను, వాటి సాధనకు చేపట్టిన పథకాలు కార్యక్రమాలను వీటిలో వివరించడానికి ప్రయత్నించింది. 1974—75 లో తాను సాధించిన ఫలితాలను సమీక్ష చేసింది కూడా

బడ్జెటు వివరాలు మరింత విపులంగా, అర్థవంతంగాను ఉండేందుకుగాను ఈ పద్ధతి ఇటీవల కొత్తగా ప్రవేశపెట్టబడింది మూడేళ్లుగా ఈ విధమైన పద్ధతి అనుసరణకు కృషి జరుగుతోంది.

ఇందుకుగాను ప్రభుత్వ విధులు, కార్యక్రమాలకు సంబంధించిన వర్గీకరణలో కొత్త పద్ధతి 1974—75 లోనే ప్రవేశపెట్టడం జరిగింది. మనకు గల వనరులను ఎలా కేటాయించడం జరుగుతోంది, ప్రభుత్వ ఖర్చులు ఎలా ఉంటున్నాయి అన్నది పార్లమెంటుకు, ప్రజలకు మరింత బాగా అర్థం కావడానికి వీలుగా ఈ పద్ధతి ప్రవేశపెట్టడమైంది.

మాజీ డిప్యూటీ కంట్రోలర్ జనరల్ ఆధ్వర్యాన ఏర్పాటైన అధికార బృందం సూచించిన విధంగా ప్రభుత్వ సేవలను మూడు విధాలుగా వర్గీకరించడం జరిగింది. (1) సాధారణ, (2) సాంఘిక సామాజిక, (3) ఆర్థిక సేవలుగా వాటిని విభజించారు వీటి క్రింద ప్రధాన పద్దులు విడగొట్టి చూపిస్తారు. ఇందువల్ల ప్రధాన కార్యక్రమాలకు ఏవీ వర్గంలో ఎంతెంత ఖర్చు అవుతోందన్నది తెలుసుకునే వీలు ఏర్పడుతుంది. ఇదే విధంగా పెట్టుబడి ఖర్చును వివిధరకాల పరిశ్రమలకు ఏవిధంగా కేటాయిస్తున్నారు తెలుసుకునేందుకు వీలుగా వేర్వేరు పద్దుల క్రింద విడదీసి చూపడం జరుగుతోంది. అలాగే రినిమ్యూ ఖాతాను పన్నుల వల్ల వచ్చే ఆదాయం, ఇతర ఆదాయాలుగా విడదీసి చూపుతున్నారు.

పరిపాలనా సంస్కరణల సంఘం కూడా "అకౌంటింగు బడ్జెటు"లో ఇలాంటి మార్పులను సూచించి ఉంది.

ఈ విధంగా అకౌంట్ల వర్గీకరణ విరుడే అమలులోకి వచ్చింది. "సాధ్యాసాధ్యాల" బడ్జెటును కేంద్ర మంత్రిత్వాలు 1975—76 కు తయారు చేశాయి.

ఇందువల్ల ప్రణాళికా పథకాల అమలును, వాటికి కేటాయించిన నిధుల వినియోగాన్ని ఆర్థికమంత్రిత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం కలుగుతుంది. ఇంతకు పూర్వం వీటిని గురించిన సమాచారం అంతా అగమ్య గోచరంగా ఉండేది. తెక్కగట్టడం కష్టమయ్యేది.

ఇందుకు ప్రతిశాఖ ప్రతి మంత్రిత్వం హేతుబద్ధము, లక్ష్యాత్మకమైన పద్ధతులను అనుసరిస్తేనే గాని వాటి వాటి పని సామర్థ్యాలు తెక్కగట్టడం సాధ్యంకాదు ఉదాహరణకు ఉక్కు ఉత్పత్తి ఖర్చులు ఎలా ఉంటున్నాయి, నూనె డ్రిల్లింగులో ఎంతటి వేగం సాధిస్తే ఖర్చులు కలిసివస్తాయి, వివిధ కర్మాగారాల నిర్మాణానికి పట్టే కాలం నిర్ణయించడం సాధ్యం కావాలంటే ఇది అవసరం. వాటి మంత్రివర్గాలు మొదటి సారిగా తయారు చేసిన ఈ 'సాధ్యాసాధ్యాల' బడ్జెట్లలో గత సంవత్సరం వాటి పని తీరును అంచనా వేసేందుకు కావలసిన సమాచారం అంతా ఇవ్వడం జరగలేదు. అయితే ఉక్కు గనుల శాఖ, విద్యుత్, పెట్రోలియం రసాయనాల శాఖల సంగతి వేరు. ఇవి చాలా సమాచారాన్ని అందించాయి.

ఈ విధంగా అకౌంట్ల వర్గీకరణ విరుడే అమలులోకి వచ్చింది. "సాధ్యాసాధ్యాల" బడ్జెటును కేంద్ర మంత్రిత్వాలు 1975—76 కు తయారు చేశాయి.

ఇందువల్ల ప్రణాళికా పథకాల అమలును, వాటికి కేటాయించిన నిధుల వినియోగాన్ని ఆర్థికమంత్రిత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం కలుగుతుంది. ఇంతకు పూర్వం వీటిని గురించిన సమాచారం అంతా అగమ్య గోచరంగా ఉండేది. తెక్కగట్టడం కష్టమయ్యేది.

యుగోస్లావియా, ఆంధ్రప్రదేశ్ లమధ్య వాణిజ్యాభివృద్ధి

హైదరాబాదు, మే 18: యుగోస్లావియా, ఆంధ్రప్రదేశ్‌లమధ్య వాణిజ్యాభివృద్ధికోసం సాధ్యమయ్యే సహకార అవకాశాలను గూర్చి యుగోస్లావియా వ్యాపారాభివృద్ధి కమిషనరుగా మద్రాసులో వున్న శ్రీ లాడిమిర్ పాడిక్నోవిక్ నిన్న ఇక్కడ రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి చేనేత వస్త్రాలు, తోళ్లు యుగోస్లావియాకు ఎగుమతి చేయడానికి అంచి అవకాశాలు వున్నవని ఈ చర్చలలో తేలింది.

శ్రీ పాడిక్నోవిక్ తమ దేశంలో వున్న కొన్ని ముఖ్య పరిశ్రమలకు సంబంధించిన విలువయిన సమాచారాన్ని సమాఖ్య ప్రతినిధులకు అందజేస్తూ, రాష్ట్ర పారిశ్రామిక వేత్తలు, ఎగుమతి, దిగుమతిదారులు ఆ పరిశ్రమలతో సరాసరి సంప్రతింపులు జరుపవచ్చునని తెలిపారు.

వ్యాపార సంస్థలనుంచి పత్రికలను తప్పించడమెలా? ప్రభుత్వంఆలోచన

చండీఘడ్, మే 18: పత్రికలను పెద్ద వ్యాపార సంస్థలనించి ఏవిధంగా తప్పించాలి అనేవిషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తోందని కేంద్ర సమాచార ప్రసారమంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ చెప్పారు.

ఇవాళ ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలోమాట్లాడుతూ వాస్తవాల పరిశీలన సంఘం పెద్ద వ్యాపార సంస్థలనించి పత్రికలను తప్పించడం అవసరం అన్న అభిప్రాయాన్ని తన నివేదికలో వ్యక్తం చేస్తుందని ఆయన తెలియజేశారు.

ఇందుకు సంబంధించి ప్రభుత్వ విధానం ఎప్పటికి ఖరారవుతుందని ప్రశ్నించగా ఇది చాలా సున్నితమైన వ్యవహారమని, అన్ని కోణాల లోంచి దీనిని పరిశీలించవలసి వున్నదని ఆయన అన్నారు. అందువల్ల కాలపరిమితిని నిర్ణయించడం సాధ్యంకాదన్నారు.

ఆకాశవాణి ద్వారా ప్రసారంచేసే వాణిజ్య ప్రకటనల రేట్లు జులై 1వ తేదీనించి 20 నించి 100 శాతం వరకు పెంచుతూన్నట్లు మంత్రి చెప్పారు.

ఆకాశవాణి వాణిజ్య సర్వీసు మూలంగా ఇప్పుడే 4.5 కోట్ల రూపాయలు వస్తోందని ఈ హెచ్చింపువల్ల ఈ సంవత్సరం మరో 2.3 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం జులై నాటికి వివిధభారతి ఇరవై కేంద్రాల లోనూ వాణిజ్య ప్రసారాలు ప్రారంభం కానున్నవని మంత్రి చెప్పారు.

పంట పొలంలో బంగారం: జిల్లా కలెక్టరు దర్యాప్తు

(స్వకీయ విలేఖరి)

గద్వాల, మే. 18: ఇక్కడకు సమీపంలోని మేకల సోమవల్లి గ్రామంలో ఒక నిధి నిక్షేపం గురించి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

మేకల సోమవల్లి చాల చిన్న గ్రామం. ఆ గ్రామంలో ఒక పొలంలో పశువులని కాస్తుండగా ఒక పేదరాలికి కొంత బంగారం లభించింది. ఆ వార్త నెమ్మదిగా గ్రామంలోకి ప్రాకింది. గ్రామస్థుల్లో చాలామంది. కొన్ని తులాల బంగారాన్ని సంపాదించుకో గలిగారు. ఇది 1972లో సంగతి.

స్థానిక అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియపరిచారు. అప్పటి ఆ వృద్ధురాలు, బంగారం లభించిన మరి కొందరు ఎప్పుడో జీవిత శేషులయ్యారు. అప్పుడున్న రెవిన్యూ అధికారులు కూడా వివిధ ప్రాంతాలకు బదిలీ అయిపోయారు.

ఈ నిధి నిక్షేపం గురించి దర్యాప్తు చెయ్యడానికి జిల్లా కలెక్టరు, వారి పరివారంతో నవో ఇప్పుడు ఇక్కడకు వచ్చారు. అధికారులు ఇన్నాళ్ల తర్వాత విచారణకు పూనుకోవడంపై గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ వర్గాల మధ్య సహకార వాతావరణం

లక్నో, మే 18: ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణాను తొలగించటానికి ఉత్తర ప్రదేశ్‌లో చెలరేగిన దుమారం కనీసం గూజరాత్ స్థికలవరకైనా తగ్గిపోయి తేలుతుందని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీశంకర్ యాదవ్, విలేఖరులగోష్ఠిలో చెప్పడించారు.

కాంగ్రెస్ సంస్థకు, ప్రభుత్వానికి మధ్య సహకారంవున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సహకారానికి సరిలయిన వాతావరణం లుప్తుడు సృష్టించబడినదలిని శ్రీ యాదవ్ తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బహుగుణా ఢిల్లీ నుంచి యీ ఉదయం లుక్కడికి తిరిగి వచ్చిన తరువాత విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ యీ మొత్తం వివాదం సాగుమందు పరి విచ్ఛిపోయిందని అన్నారు. మామూలు పరిస్థితి నెలకొనటం ప్రారంభమైనదనన్నారు.

ఈ 12 న ప్రధానమంత్రిని కలుసుకున్న తరువాత యిచ్చిన ప్రకటనకు' అదనంగా చేర్చవలసినది ఏదీలేదని ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు. తరువాత ఉత్తరప్రదేశ్‌కు చెందిన కేంద్ర నాయకులను కలుసుకున్నానని, వారితో జరిపిన చర్చలు సమగ్రంగాను, సంతృప్తికరంగాను వున్నాయనీ ఆయన తెలిపారు.

కేంద్ర నాయకులతో తాను జరిపిన చర్చలు ఫలితంగా నిర్ధించిన ఖచ్చితమైన ఫలితం, తాము ఒక్కటిగాను సమైక్యంగాను వుండటమేనని శ్రీ బహుగుణా చెప్పారు. పార్టీ సౌష్ఠవం యిప్పుడు మామూలుస్థితికి వచ్చిందన్నారు.

జైప్రకాష్ ఉద్యమం వట్టి బూటకం

కర్నూలు, మే 18: జైప్రకాష్ నారాయణ బోధించే 'సంపూర్ణవిప్లవం' వట్టి బూటకమని కమ్యూనిస్టుపార్టీ మాజీ నాయకుడు శ్రీ నీలం రాజశేఖర రెడ్డి ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు. జనసంఘంవంటి పార్టీలకు దేశంలో పెద్ద పెద్ద భూస్వాములకు జైప్రకాష్ ఒక ప్రతినిధి అని విమర్శించారు.

భూసంస్కరణ ఉద్యమాన్ని బలపరుస్తూ దేశంలో అరాచకానికి, దుష్టటకులకు ప్రేరణ అంతా పెట్టుబడిదారీ వర్గాలద్వారా లభిస్తున్నదని, దేశంలో నిరుద్యోగం తగ్గాలన్నా—ధరలను స్థిరీకరించాలన్నా కాంగ్రెసేతర పార్టీల మద్దతుకావాలని ఆయన చెప్పారు.

తన స్వంతసోదరుడు శ్రీ నీలం సంజీవరెడ్డి దోరణిని ఏ మర్మిస్తూ—జయప్రకాష్ నారాయణతో చేతులుకలిపినందుకు తీవ్రమైన అధిక్షేపణ తెలియపరిచారు.

నెలకు రు. 3 కోట్ల రైల్వే ఆస్తి చోరీ: గయకోటీశ్వరునిఅరెస్టు

గయ, మే 18: ఇక్కడికి రాణిగంజ్ ప్రాంతంలోవున్న ఒక గిడ్డంగినుంచి రు 2 లక్షల విలువగల రైల్వే దొంగసొత్తు స్వాధీనం చేసుకున్న సందర్భంలో ఒక కోటీశ్వరుడైన ఒక వ్యాపారస్థుని పోలీసులు అరెస్టుచేశారు.

ఈ పట్టుబడిన సొత్తులో అనేక వందల బస్తాల సిమెంటు, ఇనుప కడ్డీలు, వస్త్రాలు, ఆహారధాన్యాలు వున్నట్లు పోలీసులు చెప్పారు.

కోటీశ్వరుని సేవకుడుగా చెప్పబడుతున్న యింకొకవ్యక్తిని గూడా పోలీసులు అరెస్టు చేశారు.

తూర్పు రైల్వేలోని మొగల్‌సరాయ్, ధన్‌బాద్ స్టేషన్లమధ్య ప్రతినెలా రు. 3 కోట్ల విలువగల రైల్వే ఆస్తి తస్కరించబడుతున్నట్లు చెప్పబడుతున్నది.

ధనవంతులైన కొందరు స్థానికవ్యక్తులు దుండగులకు డబ్బు పెట్టుబడి పెడుతూ, ప్రతిఫలంగా దొంగ రైల్వేసొత్తును సేకరిస్తున్నారని తెలియ వస్తున్నది.

ఈవిధంగా తస్కరించబడిన రైల్వే ఆస్తికి గయ కేంద్రంగావున్నదనీ దుండగులు గయలో స్థావరాలు ఏర్పరచుకొని తమ వర్గాలు సాగిస్తున్నారనీ చెప్పబడుతున్నది

ఈ రకమైన ఒక మోటారు గురించి సమాచారం అందినమీదట పోలీసులు, యీ వ్యాపారస్థుని గిడ్డంగిపై దాడిచేసి దొంగ సొత్తు పట్టుకున్నారు.

హైదరాబాదు, మే 18: సంస్థానాధీశుల (బోకర్స్) పనివారి యూనియన్, ఇడేల్ల హామలీల యూనియన్ (రేడి యూనియన్ చట్టం క్రింద రిజిస్టరు చేయబడ్డాయి.

సంస్థాన్ లారీ (బోకర్స్) పనివారి సంఘానికి శ్రీ ఎ. నజీర్ అహ్మద్ అధ్యక్షుడు. శ్రీ మహమ్మద్ సాద్ కార్యదర్శి.

హమాలీల్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. రాములు అధ్యక్షుడు, శ్రీ మొక్కొండ గంగయ్య కార్యదర్శి.

సిబ్బంది ప్రతిపాదనలు: మహారాష్ట్ర ప్రభుత్వం తిరస్కృతి

బొంబాయి, మే 18: నమ్మె జరుపుతున్న మహారాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది, జిల్లాపరిషత్ సిబ్బంది నాయకులు చేసిన అయిదు అంశాల ప్రతిపాదనను ప్రభుత్వం తిరస్కరించింది.

ఇప్పటికి నెల్లాళ్ళుగా ఈ నమ్మె జరుగుతోంది. ప్రభుత్వం ప్రతిపాదనలు తిరస్కరించడంలో ప్రతిష్టంభన తొంగలపరాకాలు నష్టగిల్లాయి.

మధ్యవర్తులంతో సుదీర్ఘ చర్చలు జరిపిన మీదట నమ్మె నాయకులు ఈ ప్రతిపాదనలు చేశారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలు తిరస్కరించినసంగతి సిబ్బంది సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. జి. కార్నిక్ నేటి రాత్రి సిబ్బంది సభలో మాట్లాడుతూ చెప్పడించారు.

ప్రభుత్వం నియమించినవేతన సంఘం సిఫార్సులు చేశాక పెరిగే జీతం 1975మార్చి 1వ తేదీ నించి అమలు పరచాలని, సిఫార్సులు ఎప్పుడో నెలకి 10 రూపాయలు తాత్కాలిక సహాయం 1975 జనవరి 7 నించి ఇవ్వాలని సిబ్బంది నాయకులు కోరారు. ఇదివరకు చేసిన ప్రతిపాదనలలో ఒకటి. 15 వేల జనాభాగల పట్టణాల్లో పనిచేసేసిబ్బంది అందరికీ ఇంటి అద్దె అలవెన్సు.

ఇప్పటికి సంవత్సరం పరిష్కారం పూర్తయిందని కనీసం చేయాలని కూడా సమ్మె నాయకులు కోరారు.



భారత్ పాక్ చర్చల్లో అమీ తుమీ తేలని స్థితి

న్యూఢిల్లీ, మే 18: భారత—పాక్ విమాన యానాల పునరుద్ధరణ చర్చలు పూర్తి కావటానికి ఇంకా ఒక రోజుమాత్రమే మిగిలివున్నా పరిష్కారం దరిదాపుల్లోవున్న సూచనలు కనిపించటం లేదు.

అంతర్జాతీయ పౌర యానసంస్థ ముందుగల కేసుల పరిష్కారానికి సూచించబడిన పథకాన్ని ఇస్లామాబాద్ సంపి ఆదేశాలకై నిరీక్షిస్తున్న పాక్ బృందానికి ఈ సాయంత్రం సరకూ అక్కడి నుండి సమాచారం అందలేదు. ఉభయ ప్రతినిధి బృందాలూ యివాళ కలుసుకోలేదు.

ఇస్లామాబాద్‌కు పంపిన సందేశం ఏమిటో తెలియకపోయినా వెంటనే చేసుకు ఉపసంహరణకు పాకిస్తాన్ సమ్మతిస్తున్నట్లు కనబడదు.

విమాన యానాల పునరుద్ధరణకు ఉభయులూ అంగీకరించాలనీ, అంతర్జాతీయ సంస్థ ముందు తాము దాఖలు చేసిన కేసుల ఉపసంహరణ విషయం మాట్లాడటానికి ఒక కమిటీని వేయాలనీ పాకిస్తాన్‌కోరుతున్నట్లు తెలుస్తున్నది.

విమానయాన పునరుద్ధరణ వల్ల తమకన్న భారత్‌కే ఎక్కువ లాభమని పాక్‌భావిస్తున్నది.

నలభై జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం విషయాన్ని భారత్ పాకిస్తాన్‌ను కదిపింది. ఈ విషయంలో మరింత సాంకేతిక సహకారం కావాలని పాకిస్తాన్ కోరినట్లు తెలుస్తున్నది.

వైద్యవిధానాల సమన్వయీకరణ

ఉపరాష్ట్రపతి పిలుపు

న్యూఢిల్లీ, మే 18: ప్రజలకు మేలైన వైద్య సహాయం లభించేట్లు చూచే నిమిత్తం వివిధ వైద్య పద్ధతుల సమన్వయ పరచాలని ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి అన్నారు.

నేషనల్ ఇంటి గ్రేటెడ్ మెడికల్‌సంస్థ 9వ సమావేశాలు ప్రారంభిస్తూ శ్రీ జెట్టి వేర్వేరు వైద్య విధానాల ముఖ్య లేదాలున్నాయన్నారు. ఆ అన్ని అక్కడ్యమూ లోగ నివారణ, నిరోధమూ ఆరోగ్యాభివృద్ధి యేనని అన్నారు.

మన దేశపరిస్థితులకు ప్రజల జీవనానికి అది సన్నిహితమైన ఆయుర్వేదాన్ని ప్రస్తుత అవసరాల కనుగుణంగా తీర్చి దిద్దాలని శ్రీ జెట్టి అన్నారు.

కొడుకు హత్యకు విటునికి తోడ్పడ్డ తల్లి ఆత్మహత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 18: కుమారుని హత్యనేరంలో జీవితఖైదు విధించబడిన శ్రీమతి మున్నీబీబీ (30) నేటి ఉదయం ఇక్కడ చంచల్‌గూడా సెంట్రల్ జైల్లో ఆత్మహత్య చేసుకుంది.

సికిందరాబాదులో నివాసం ఉంటున్న శ్రీమతి మున్ని తన కంటు బయటపడకుండా ఉండేందుకు తన 10 ఏళ్ల కుమారుని హత్యలో విటునికి తోడ్పడింది. ఆ నేరముతో సెషన్సుజడ్జి ఆమెకు జీవిత ఖైదు, ఆమె విటునికి మరణదండన విధిస్తూ యీ నెల 13 వ తేదీన తీర్పిచ్చారు. ఆమె చంచల్‌గూడా జైల్లో శిక్ష అనుభవిస్తోంది.

శ్రీమతి మున్నీబీబీ నేటి ఉదయం తన స్నానం చేశాక ప్రార్థన చేసుకోవాలని, ఏకాంత స్థానం కావాలని జైలు మోటరన్‌లో చెప్పింది. మోటరన్ తన గదిలో ప్రార్థన చేసుకోవటం సేందిగా శ్రీమతి మున్నీతో చెప్పడంతో. మున్నీ గదిలోకి వెళ్లి తలుపు వేసుకుంది. కొంత సేపటికి గదిలోనుండి పొగలు వస్తుండగా జైలర్ గమనించారు. తలుపులు తీసేసరికి ఆమె చచ్చిపడి ఉంది. ఆమె బట్టలకు నిప్పు పెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు

MEDICAL

హోమియోపతిక్ డాక్టర్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయండి. వివరములకు Board of Homeopathic Practitioners Punjab. Fazilka (Punjab).

విద్యా విషయము

"సైటేలుగా డి.కాం, బి.కాం, ఎ.ఐ.సి.ఎస్. సి.ఎ.ఎం.టెస్, జి.డి.సి.ఎ.,ఎ.ఐ.పి.(లండన్) ప్రభుత్వంగుర్తించిన బిఎయస్,ఎమియస్‌సర్టిఫికేట్ ప్యాసుకండి. ప్రాస్పెక్టస్‌కు రు.1. జెమినీట్యుటోరియల్స్‌కమర్షియల్ ఎగ్జామ్స్‌సెక్షన్,పార్టీ 24

అనంతపురము మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద కనుబరచిన పనులకు గాను 5—6—1975 తేది సాయంత్రము 4—00 గంటల వరకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4—30 గంటలకు కమీషనరు గారిచేగాని, లేదా వారి అధికారము పొందిన వారిచేగాని తెరవబడును.

టెండరు షెడ్యూళ్ళు, ఇతర నిబంధనలు తేది 20—5—1975 నుండి 31—5—1975 వరకు సెక్షను ఒకటికి రు. 5—15 ఫీజు చెల్లించి మునిసిపల్ ఇంజనీరు గారి నుండి పొందవచ్చును.

వరస నెంబరు	పని వివరము	షెడ్యూలు ఖరీదు	ధరావతు సొమ్ము	పనిపూర్తిచేయడానికి కావలసిన కాలము
1	రీ.హ.న. 3ఫేజు మోటారు 1440RPM తో లోతు నూతి ఎజెక్టో పంపుసెట్టు 2820 జి. పి. హెచ్‌తో 150 అడుగుల ఎత్తునకు పంపగలది—ఇందుకు సంబంధించిన పూర్తి యెలెక్ట్రికల్ కనెక్షనులు, మరియు స్విచ్‌బోర్డు వగైరాలతోను పూర్తిగా సప్లయి చేయుట—మరియు డెలివరీ చేయుట మరియు సదరు మోటారును నెలకొల్పి, 15 దినముల కాలము ట్రయల్ యిచ్చు పనితో సహా.	రు. 5—15	రు. 550	ఒక మాసము
2	జి ఐ. పైపులు మరియు ఫిటింగ్స్ వగైరా సప్లయి చేయుట.	5—15	125	ఒక మాసము.
3	బస్సు స్టాండు ప్రాంతంలో సంపూపౌస్ హోపర్ హెడ్‌టాంకు నిర్మాణం.	5—15	300	ఒక మాసము

(సం) యం. ప్రసాదరావు,
కమీషనర్ మరియు ప్రత్యేక అధికారి,
అనంతపురము మునిసిపాలిటీ.

అనంతపురము
ఆంధ్రప్రదేశ్

కోమర్రు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

తేదీలు తాలూకా కోమర్రు గ్రామ పంచాయితీ పరిధిలోనీ దిగువనూచించిన పనులు చేయుటకు గాను సీలు చేసిన టెండర్లు 21—5—75 తేది మధ్యాహ్నం 3 గంటలకు సదరు గ్రామ పంచాయితీ సర్పంచ్‌గారిచే తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. టెండరు దాఖలు చేయువారు ఆయా పనులకు ఎదురుగ చూపబడిన టెండరు మొత్తములను చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. వివరములు ఆఫీసు పని చేయు వేళలో తెలుసుకొనవచ్చును.

పని నెం.	పని పేరు	ఎస్టిమేటు	ధరావత్తు
1	పెద్ద చెరువుకు మంచి నీళ్ల రేవులు నిర్మించుట (2 రేవులు)	రు. 5000.00	రు 250.00
2	కాలేత వారి వీధి క్వారీ రబ్బిషు చేయుట.	1200.00	60.00
3	గుమ్మరగట్టుకు రివెట్‌మెంటు	1200.00	60.00

పై మూడు పనులు 3 నెలల్లో పూర్తి చేయవలెను.

N. B. పంచాయితీ విధులను బట్టి పేమెంటులు యివ్వబడును.

కోమర్రు,
తేది 12—5—75

(సం.) మునిరెడ్డి రామారావు,
సర్పంచి



ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ - కొత్తగూడెం కాలరీస్

టెండరు నోటీసు

ఈ క్రింది బిల్లుల అమ్మకమునకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు నోటీసు నెంబరు మరియు తేది	వస్తువు వివరం	పరిమాణము	ధరావతు సొమ్ము	టెండరు ఖరీదుకు మనియార్డరు ద్వారా తిరిగి జమరానిమొత్తం	టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు అందుకొను ఆఖరు తేది	టెండరు దాఖలు చేయవలసిన ఆఖరు తేది
1. PD/DIS/15/75—76 తేది: 8.5.1975	లాగి తుక్కు మరియు సీసము తుక్కు	20 టన్నులు	రు. 5,000	రు. 15	14—6—75	29—6—75

గమనిక: పైన తెలిపిన టెండరు ఖరీదును చెల్లించి జనరల్ మేనేజర్, ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్, ఖమ్మం జిల్లా (ఎ.పి.) వారినుండి టెండరు డాక్యుమెంట్లు మరియు అమ్మకపు నియమములు పొందవచ్చును.

20/Advt/75-76

గుంటూరు కోఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లి., గుంటూరు.

టెండరు నోటీసు

గడువు పొడిగింపు

టెండర్లు స్వీకరించు గడువు 16.5.75 నుండి 31.5.1975 తేదీ వరకు పొడిగించబడినది. ఇతర నిబంధనలలో మార్పులేదు.

(సం.) కె. కృష్ణకిషోర్,
ప్రెసిడెంట్,
గుంటూరు, తేది 15—5—1975

అమ్మకము

ఎలక్ట్రిక్ మోటారుల అమ్మకం స్క్రీనింగ్ మోటార్లు 100, 75, 60, 50,40,30హెచ్.పి.,960ఆర్.పియమ్. జి.ఇ.సి. ఏ/ఇ.బి. తయారు మరియు అన్ని సైజులలోనున్నవి. వర్క్ షాపు మోటారు సరసమైన ధరలలో లభించును. వివరములకు: భారత్ ఇంజనీరింగ్ కంపెనీ, కాస్టెంటుపేటి, విజయవాడ— 520001ఫోన్: 76267.

వేలం ప్రకటన

K N. కుప్పస్వామిమొదలియార్,సాల్ బ్రోకర్, లైసెన్సు నెం. 2/72—73 నెం. 1/21 తొప్పయమ్మగుడివీధి,ఏకాంబరకుప్పం &P O. వీరివద్ద కుదువపడ్డ నగలు వాయిదా పోయి నప్పటికిన్ని వాపసుతీసుకునిపోని కుదువపడగలను ఏకాంబరకుప్పం నెం.1/21తొప్పయమ్మగుడి వీధినందు14.6.75తేదీన ఉదయం10నుండి నాచే బహిరంగముగా వేలంచేయబడును. నటకల శ్రీరాములుసెట్టి, ప్రభుత్వముఅనుమతించిన యేలందూరు12.6.144జబ్బరువీధిచిత్తూరు

FINANCIAL

ఒక పరిశ్రమలో రు. 1,50,000లు పెట్టుబడి పెట్టగల భాగస్వామి ఒక ఇంజినీర్‌కు కావలసియున్నారు. ఉత్తమమైన లాభాలకు పూచీ గలదు.

వివరములకు :
Indu Retreading Corporation,
299/4. T. H.Road,
Madaas - 600081

ప్రకటన

37వ డ్రా ఫలితములు

863పలువాదిరట్టాబిరాయ్యనింతపాలెం 691 తెల్కాకుల రమాదేవి, వినుకొండ 252పెరుమాళరామమోహనరావుఅచ్చంపేట 1545 కాలేటి గాయత్రి, తాండూరు 1256కొంజేటిలక్ష్మీకాంతయ్యయింకొల్లు జనతా సైన్సాన్సియల్ కార్పొరేషన్, వీరాం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజారోగ్య మరియు యం. ఇ. డిపార్టుమెంటు

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం, (పి. హెచ్.) వాటర్ వర్క్సు సర్కిల్, ప్రిమిసెస్ నెం. 6—2—912, కైరతాబాదు, హైదరాబాద్—500004 ఎ. పి.

సవరణ

నెం. TH2371WWC, తేది:3.5.75

విషయము: హైదరాబాదు వాటర్‌వర్క్సు మరియు మంజీరా వాటర్ సప్లై పథకములకు ఇండియన్ స్టాండర్డు స్పెసిఫికేషన్ ప్రకారం కంటైనర్‌లలో 99.80 శాతం స్వచ్ఛమైన లిక్విడ్ క్లోరిన్ సరఫరా.

రిఫరెన్సు: ఈ కార్యాలయం చిట్ టెండరు నోటీసు నెం. 32. తేది: 7—4—75.

చిట్ టెండరు నోటీసు నెం. 32 తేది: 7—4—75 వ తేదీకి ఈ క్రింది సవరణ చేయడమైనది.

1. టెండరు షెడ్యూళ్లకై దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది : 5—6—75 (1—5—75 కు బదులు)
2. టెండరు షెడ్యూళ్ల అమ్మకం: 10.6.75 నుండి 16.6.75 (5.5.75నుండి13.5.75కుబదులు)
3. టెండర్లు అంద కొన తేది: 20.6.75 (20.5.75కు బదులు).

పైన తెలిపిన చిట్ టెండర్ నోటీసులోని ఇతర వివరాలలో మార్పు ఉండదు.

సూపరింటెండింగ్ ఇంజనీరు (పి.హెచ్.) వాటర్ వర్క్సు సర్కిల్: హైదరాబాదు.

నగర వార్తలు

ప్రపంచ తెలుగు సభల ముగింపు సమావేశం

ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభల సాంస్కృతిక కార్యక్రమాలు 19వ తేదితో పూర్తవుతాయి. ఈ సందర్భంగా జరిగే సభలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తారు. సభకు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అవుల సాంబశివరావు అధ్యక్షత వహిస్తారు. విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు సభల సమీక్షను సమర్పిస్తారు.

ఆర్థికమంత్రి శ్రీ పీడతల రంగారెడ్డి కళాకారులకు బహుమతులు అందచేస్తారు. శాసనమండలి అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి సంకటి నుబ్బయ్య ఎగ్జిబిషన్ సందర్శించి విడుదలచేసిన ఎగ్జిబిషన్ పిబ్బందికి బహుమతులు ఇస్తారు. ప్రపంచ తెలుగు సభలకోసం పని చేసిన పిబ్బందికి ముఖ్యమంత్రి ప్రశంసాపత్రాలు ఇస్తారు. ముగింపు సభానంతరం సాంస్కృతిక ప్రదర్శన జరుగుతుంది.

రాంనగర్ కె. వి. ఆర్. ఆర్. పాఠశాల

రాంనగర్ జెమినీ కాలనీలో వున్న కె.వి. ఆర్. ఆర్. ప్రాథమిక కె. జి. పాఠశాల వార్షికోత్సవాలు ఘటోల జరిగాయి. హైదరాబాదు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి సరోజినీ దళధరాం ఉత్సవాలు ప్రారంభించారు. పాఠశాల అధ్యక్షురాలు శ్రీమతి శాంతి రాజారావు స్వాగతం చెప్పారు. కళాశాల సలహాదారులు శ్రీ కె. వి. రాజారావు, శ్రీ కె. యస్. రాజు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీమతి కె. వి. రమణదేవి వందన సమర్పణ చేశారు.

పాలకల్తీకి జరిమానా

కల్తీపాలు అమ్మినందుకు అంబర్‌పేటకు చెందిన శ్రీ లింగం అనే పాలవర్తకునికి నగర రెండవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రు. 400 జరిమానా విధించారు.

● ● ●

సంజీవరెడ్డి నగరం బ్రాహ్మణ మహాసభ వారు శుక్రవారం ఉదయము రుద్రాభిషేక సరుపూజా పూర్వకముగా శ్రీ శంకర జయంత్యుత్సవమును జరిపించారు. తీర్థప్రసాదాలు పంచిపెట్టబడినవి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రెయినింగ్

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు జులై/ఆగస్టు 1975

హైపుర్లైటింగ్, పార్టు హాండ్, అక్కౌంటెన్సీ మరియు ఇతర వాణిజ్య సబ్జక్టులు, వ్యవసాయము, డ్రాయింగ్ గ్రేడ్—II (హయ్యర్), పరీక్షలు. టైలరింగ్ మరియు ఎంబ్రాయిడరీ మరియు ఇంజనీరింగ్‌లలో ఒక సబ్జక్టులో సర్టిఫికేట్ పరీక్షలు.

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా హైపుర్లైటింగ్, పార్టుహాండ్, అక్కౌంటెన్సీ మరియు ఇతర వాణిజ్య సబ్జక్టులు, వ్యవసాయం, డ్రాయింగ్ గ్రేడ్—II (హయ్యర్‌ల)లోను, టైలరింగ్ మరియు ఎంబ్రాయిడరీ మరియు ఇంజనీరింగులలో ఒక సబ్జక్టులోను ప్రభుత్వసాంకేతిక సర్టిఫికేట్‌పరీక్షలు జూలై/ఆగస్టు, 1975 న జరుగును. పైనచెప్పినపరీక్షలకుహాజరు కాగోరుఅభ్యర్థులు తమ నిర్ణీత దరఖాస్తులను 5.6.1975 వ తేదీనగాని, అంతకు ముందుగాగాని అపరాధ రుసుము లేకుండాను 12—6—1975 వరకు ఒక్కొక్క దరఖాస్తుకు రు. 1/— అపరాధ రుసుముతోను ఈ కార్యాలయంలో దాఖలు పరచవలెను. ఈ కార్యాలయం నుండి అభ్యర్థనలపై పొందు దరఖాస్తుఫారములకు స్టాంపు గల కవరు మరియు దరఖాస్తుఫారం ఖరీదు చెల్లించి పొందిన చలాను (ఒక చలాను ఒక్కొక్క ఫారంకు 25 పైసల చొప్పున) పంపవలెను. ఆమొత్తమును "077. Education - F. Technical Education - (a) Tuition and other fees - Fee for Supply of application forms for Government Technical Examinations, July/August, 1975." అనుఖాతాకు రాష్ట్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, లేక ఏదైనా ప్రభుత్వ ఖజానా లేక సబ్ ట్రెజరీలలో చెల్లించవలెను.

పైన తెలిపిన పరీక్షలలో ప్రవేశమునకు సంబంధించిన నియమములు, పరీక్షాకేంద్రం, పరీక్షల టైమ్‌టేబుల్ మరియు ఇతర వివరములు త్వరలో ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురితమవుతాయి.

గమనిక:—

1. పై పరీక్షలకు హాజరగువారు గెజిటెడ్ అధికారి లేక గుర్తింపబడిన వాణిజ్య సంస్థ అధికారిచేగాని సంతకం చేయబడిన రెండు పాసుపోర్టు సైజు ఫోటోలను తమ దరఖాస్తులకు అభ్యర్థులు జతపరచాలి.
2. పరీక్షలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు అన్ని కవర్లలో అసిస్టెంట్ డైరక్టర్, (పరీక్షలు), డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఫియాజుమంజిల్, హైదరుగూడ, హైదరాబాదు—500001 వారికి పంపవలెను.

(సం) పి. హెచ్. ఎన్. బి. శర్మ,
సెక్రటరీ
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రెయినింగ్, హైదరాబాదు. (ఎ. పి.)

జంటనగరాలలో సినిమాలు

ప్రభాత్ — అందరూ దొంగలే
రీగల్ — యశోదకృష్ణ
బసంత్ — దుర్గాస్టార్
కమల్ — జీవనజ్యోతి
వెంకటేశ్ — బాబు
శాంతి — జీవజ్యోతి
సుందర్లాల్ 70 ఎం. ఎం.—బాబూమోహన్
సుందర్లాల్ 35ఎం. ఎం.— అందరూదొంగవారే
సంగం — సౌభాగ్యవతి
రాయల్ — అంకూర్
గిల్షాద్ — జూలీ (హిందీ)
సోనార్ — వీరాభిమన్యు
స్కైలాబ్ — బిందియా ఔర్ బందూక్
జుబ్బుడు — షాన్‌దార్
నవీరింగ్ — జమీర్
అశోక్ — ఇంటర్ నేషనల్ క్రూక్
సిల్కాంత — ప్రేమ్‌కహానీ
రామకృష్ణ 70 ఎం. ఎం. — దీవార్
రామకృష్ణ 35 ఎం.ఎం. — రహూచక్కర్
అత — అడ్డీ
తాజుమహల్ — యాదోంకీబారాత్
రహస్యమహల్ — జ్వాలా ఇన్‌సాఫ్
శీషమహల్ — పాపి మేరా సాథీ
షాన్ — ఇంటర్ నేషనల్ క్రూక్
లైట్‌హౌస్ — డాన్ జస్ సాన్డ్‌దేర్ (ఇం)
అలంకార్ — అంతా మన మంచికే
అంజలి — జీవనజ్యోతి
ప్యారడైజ్ — బాబు
రాజేశ్వర్ — అవకుశ
చిత్రా — నిప్పులాంటి మనిషి
సంగీత్ — ఇంటర్ నేషనల్ క్రూక్
శ్రీకాంత్ — మంచిరోజు
ప్రకాశ్ — హాయామహీంద్ర
అజంతా — ఆర్మీ ఆఫ్ ఇన్‌సాఫ్
కల్పనా — చరిత్రహీన్
మనోహర్ — జూలీ (హిందీ)
మినర్వా — దీవార్ (హిందీ)
నటరాజ — జమీర్ (హిందీ)
అప్సరా — జీవనజ్యోతి
అమర్ — పూర్ణశశి
స్వప్న — మనుషుల్లో దేవుడు
జగత్ — రామయతండ్రి
మీనా — జీవజ్యోతి
నోబుల్ — ఎవరికి వారే యమునాతీరే
రీగల్ — అమ్మమాట
శారద — బాగ్దాద్ గజదొంగ
విజయలక్ష్మి — దేవుడు చేసిన పెళ్లి
లిబర్టీ — రెడ్‌సన్ (ఇంగ్లీషు)
స్కైలైన్ — ఇంటర్ నేషనల్ క్రూక్
అలక — జమీర్
ఆషా — ఇంటర్‌నేషనల్ క్రూక్
ప్రకాష్ — ఇమాన్
తన్వీర్‌మహల్ — పిరిన్ జరిపాల్
యూసుఫ్‌మహల్ — బ్లాక్ మెయిల్
ట్రిమ్‌ఫర్యాండ్ — సుప్రగ్యాన్ (హిందీ)
ప్లాజా — ది మ్యారేజ్ ఆఫ్ రుంగ్‌స్టోన్—(ఫ్రెంచ్) (ఇం)
సుధా — జీవన్‌ముక్తి
కృష్ణా — తస్కర్
సత్య — రస్తార్
బాలాజీ — అభిమానవతి
రమేశ్వర్ — విద్యుచ్చాటకులు
లియా — పడోసన్
టిపోలి — అంకూర్

ఉద్యమాలు మనకొద్దు

అనంతపురం, మే 18: విద్యార్థులు, యువకులు జై కాంగ్రెసారాయణ ఉద్యమంలో పాలొనరాదని ధర్మవరం తాలూకా యువజన కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ గ. రామచంద్ర కోరుతున్నారు.

అన్నివిధాలుగాను రాయలసీమ ప్రాంతం వెనకబడి వుంది. జరిగిన ఆందోళనలలో ప్రజలు తీవ్రమైన కష్టనష్టాలకు గురి అయినారు. ఇప్పుడు మళ్లీ ఉద్యమాలంటూ లేస్తే ప్రజలు విపరీతంగా నష్టపోవలసి వస్తుందని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు.

పుస్తకములు

తెలుగు, ఇంగ్లీషు స్వయంశిక్షణ. తెలుగు నుండి సులభంగా చదువను, వ్రాయను, మాట్లాడను నేర్చుకొనవచ్చును. వెల రు. 7.50 మహాగారడీ జాలరహస్యం వెల రు. 5—00. కుట్టుపని స్వబోధిని(బొమ్మలతో)రు. 6.50. కొక్కోకం అసలు ప్రాచీన కళాశాస్త్రం బొమ్మలతో రు. 4—50. పోస్టుఖర్చులతో సహా. MEENA & Co., P.B. No. 297, Madras-1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగు ఇంజనియరు వారి కార్యాలయం, రహదారులు మరియు భవనముల శాఖ, కర్నూలు—2.

నెం: 863 (గ్రాస్): 'సూపర్‌వేస్'

సవరణ నోటీసు

నెం. 2 — తేది 8—5—1975

నెంబరు 12/74.75 తేది 31.1.75 జారీ చేయబడిన చిట్ టెండరు నోటీసు మరియు సవరణ నోటీసు నెం. 1. తేది : 14.3.75 నోటీసులకు సవరణ.

సీలు వేసిన టెండర్లు పైన కనబరచిన చిట్ టెండరు నోటీసు మరియు సవరణ నోటీసు ప్రకారము స్వీకరించవలసిన తారీఖును 1.5.75 మధ్యాహ్నము 3 గంటల నుంచి 27.6.75 వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు మార్చడమైనది.

టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను 18.6.75 వ తేదీ సాయంత్రము 5 గంటల వరకు తీసికొనబడును.

అర్హతగల కంట్రాక్టర్లకు టెండరు పత్రములు తేది 20.6.75 నుండి 23.6.75 వరకు ఆఫీసు పనిచేయు కాలములో అమ్మబడును.

పైన తెలిపిన చిట్ టెండరు నోటీసులోని మిగతా నిబంధనలలో ఏలాటి మార్పులేదు.

(సం) పి. వెంకన్న,
సూపరింటెండింగు ఇంజనీయరు
రహదారులుమరియు భవనముశాఖ కర్నూలు.

వివాహం

హైదరాబాదు, మే 18: శ్రీ బి. రామయ్యగారి కుమారుడు చి. బి. కిషన్‌కు కీ. శే. గురజాల నారాయణ అయిదవ కుమార్తె చి. సౌ. లతనిచ్చి బర్కత్‌పురాలోని వి. వి. వస్త్రలలో వైభవంగా వివాహం జరిగింది. ఈ వివాహానికి మంత్రి శ్రీ టి. అంజయ్య, పలువురు శాసన సభ్యులు, నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, పలువురు ప్రముఖులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

హైదరాబాదు, మే 18 : పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ మాదిరాజు శ్రీనివాసరావుగారు తమ కుమార్తె చి. సౌ. గీతను స్థానిక న్యాయవాది శ్రీ ఎం. సీతారామారావుగారి కుమారుడు చి. సురేందర్ కిచ్చి యివాళ హైదరాబాదులో వివాహం జరిపించారు.

వివాహానికి పలువురు పెద్దలు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు-కం-వేలము నోటీసు

హైదరాబాదు మరియు విజయవాడలలో పరుసగా 3—6—1975 మరియు 5—6—1975 వ తేదీలలో మాయొక్క స్టోర్స్‌వద్ద టెండరు మరియు వేలము జరుగును. అవసరమైనచో వేలము ఆ తరువాత రోజుకు కూడా పొడిగింపబడును. ఈక్రింద తెలిపిన విధముగా రేలెండ్ కామెట్ తుక్కు మరియు టి.యం.బి. వాహనముల తుక్కు సామగ్రిని కొనుగోలు చేయుటకు సీలు వేసిన టెండర్లు ది స్టోర్స్ ఆఫీసర్ (డిస్పాజల్) ఎ. పి. ఎస్ ఆర్.టి.సి. ముషీరాబాదు, హైదరాబాదు—500020 వారిచే 3—6—1975 వ తేదీ 9—30 గంటల వరకు స్టోర్స్ ఆఫీసర్ (డిస్పోజల్) విద్యాధరపురం, విజయవాడవారిచే 5—6—1975 తేదీ 9—30 గంటలవరకు చేరునట్లు కోరబడుచున్నవి.

				ధరావతు సొమ్ము
1.	లేలాండు కామెట్ వాహనములు	—	హైదరాబాదునందు 30	ఒక్కొక్క వాహనమునకు రు 2,000
2.	టి. యం. బి. వాహనములు	—	విజయవాడనందు 50	ఒక్కొక్క వాహనమునకు రు. 2,000
3.	900 × 20 టైరులు	—	విజయవాడనందు 3,000 నంబర్లు	రు. 15,000
4.	ట్యూబులు	—	విజయవాడనందు 2,000 నంబర్లు	రు. 2,000
5.	2 అడుగుపైగా విరిగిన స్ప్రింగు ఫ్లేడులు (సుమారు)		విజయవాడనందు 106 టన్నులు	రు. 7,000
6.	2 అడుగుల లోపుగా విరిగిన స్ప్రింగు ఫ్లేడులు (సుమారు)	—	విజయవాడనందు సుమారు 94టన్నులు	రు. 5,000

ఖాళీ టెండరు ఫారంలు ద్రవ్యరూపంలో రు. 5 లు మనియార్డరు ద్వారా అయినచో రు. 7 లు చెల్లించి స్టోర్స్ ఆఫీసర్ (డిస్పోజల్), ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్, ముషీరాబాదు, హైదరాబాదు—20 నుంచి మరియు స్టోర్స్ ఆఫీసర్ (డిస్పోజల్)) ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ విద్యాధరపురం, విజయవాడనుంచి పొందవచ్చును. పైన ఒక్కొక్క టెలముకు ఎదురుగా తెలిపిన విధంగా తిరిగి ఇచ్చే ధరావతు సొమ్మును మా హెడ్ అకౌంట్స్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్, ముషీరాబాదు, హైదరాబాద్—500020 కి మరియు విజయవాడకు అయినచో అకౌంట్స్ ఆఫీసర్ (ఎస్ ఎస్) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. విజయవాడకు ద్రవ్యరూపంలోగాని లేక డిమాండు డ్రాఫ్టు రూపంలోగాని చెల్లించి దానిని టెండరుతో జత పరచవలెను. అలా జత పరచనిచో ఆ టెండరు నిరాకరింపబడును.

చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్.

అమ్మకము

అన్ని రకములైన మరియు సైజులలో పర్కులేటరు, ప్రింటింగు లైన్, సామిల్లు యంత్రములు లభించును. వెంటనే సరఫరా యివ్వబడును. వాయిదాల కొనుగోలు పద్ధతి కూడా గలదు. MODI 28-E Post Office Road, Madras-1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు అండ్ మునిసిపల్ ఇంజనీరింగు డిపార్టుమెంటు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సి.హెచ్., హైదరాబాద్ వాటర్ వర్క్సు డివిజన్ నెం: 2, వారి కార్యాలయము, కైరతాబాద్, హైదరాబాద్-500004. ఏ పి

No. 5. 17/B. P/D4/Eng.1/75-76/30/M Dt. 9-5-1975

సోడియం అల్యూమినేట్ సప్లయికిగాను కొటేషనుల పిలుపు

ఈ క్రింద వివరించిన సామగ్రికి సీలువేసిన కొటేషనులు తేది 5—6—75 నాడు సా. 3—30 గంటలకు మించకుండా వారి ఆఫీసునకు చేరునట్లు సంగోరడబడు చున్నవి. సదరు కొటేషనులు అదే దినమున సా. 4 గంటలకు తెరువబడును. నిర్ణీతప్రమాణాలు తరువాత అందుకొనబడిన కొటేషనులు యే స్థితిలో కూడా గమనింపబడవు

వివరములు	పరిమాణము
ఈ క్రింద వివరించిన సోడియం అల్యూమినేటు సప్లయి చేయుట. (ఎ) 52 శాతం మినిమం గ్యారంటీతో 52 నుండి 54శాతం అల్యూమినా (ఎ.ఎల్. 203) (బి) సోడియం (ఎస్ ఎ 20) 40 నుండి 44 శాతం (150 కేజీల డ్రమ్ములలో ప్యాక్ చేయబడినవి.	20 మెట్రిక్ టన్నులు

షరతులు:

గమనించగోరడమైనది:

1. మెదక్ జిల్లా, సంగారెడ్డి యందలి రాజంపేట ఫిల్టర్ బెడ్స్‌వద్ద స్టోర్సుకు యీ సప్లయిలు అందచేయవలెను. (దీని సమీపమునగల రైల్వేస్టేషన్ హైదరాబాద్—బొంబాయి మార్గము మీది శంకరపల్లి (ఎస్. సి. రైల్వే).
2. కోట్‌చేయబడురేట్లు టాక్సులు మినహాగా వుండవలెను. మరియు సేల్సుటాక్సు వగైరాల శాతము స్పష్టముగా తెలుపవలెను.
3. సప్లయరు తమ సరకుయొక్క కెమికల్ ప్యూరిటీ సర్టిఫికెట్ దాఖలుచేయవలెను.
4. సీలువేసిన కవరుమీద ఎన్‌క్వయిరీ నెంబరును మరియు దరఖాస్తు దాఖలు తేదీని స్పష్టముగా తెలుపవలెను. అట్లు చేయనంతట, సదరు దరఖాస్తు నిరాకరింపబడును
5. ధరావత్తు క్రింద మొత్తము విలువలో 2 ½ శాతము సొమ్ము యీ ఆఫీసు నందు డిపాజిట్టు చేయవలెను. ఈ సొమ్ము యీ క్రింద సంతకముదారునకు అందునట్లు డిమాండ్ డ్రాఫ్టు రూపమున వుండవలెను.
6. ధరావత్తుసొమ్ము చెల్లించకుండా అందుకొనబడు కొటేషనులు నిరాకరింపబడును.
7. ఏ కారణములను యే విధముగా తెలియజేయక యే కొటేషనును గాని లేక అన్ని కొటేషనులుగాని త్రోసివేయు హక్కును యీ క్రింది సంతకముదారు రిజర్వు చేసికొనియున్నారు.
8. ఇతర వివరములు యేవైనా కావలసినయెడల యీ క్రింది సంతకము దారునితో యే పని దినములలోనైనా పనివేళలందు సంప్రదింపవచ్చును.

(సం) ఎస్. సూర్యనారాయణరాజు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పి హెచ్),
హైదరాబాద్ వాటర్ వర్క్సు డివిజన్ నెం 2,
హైదరాబాద్.

రామచంద్రాపురం గ్రామ పంచాయితీ

సంగారెడ్డి తాలూకా, మెదక్ జిల్లా.

టెండరు నోటీసు నెం. 1/75-76

మెదక్ జిల్లా, సంగారెడ్డి తాలూకాలోని రామచంద్రాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని ఈ క్రింద తెలిపిన పనులను అమలు చేయడానికి జిల్లాపరిషత్ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఈ క్రింది సంతకందారుచే గ్రామపంచాయితీ కార్యాలయంలో 2—6—75 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు తీసుకొనబడి, అదే రోజు సాయంత్రం 4 గంటలకు టెండర్లు లేక వారి ఏజంట్లు సమక్షంలో రామచంద్రాపురం గ్రామపంచాయితీ ప్రత్యేకాధికారిచేగాని లేక ఆయన నియమించినదే గాని టెండర్లు తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు పొందగోర టెండర్లు లిఖిత పూర్వక దరఖాస్తుద్వారా పని ఒంటలలో 30—5—75 వ తేదీన పొందవచ్చును. ధరావత్తు సొమ్ముతో 5 శాతం మరియు ఆయా పనికి ఎదురుగా గుర్తింపబడిన టెండరు షెడ్యూళ్ళ ఖరీదు సదరు దరఖాస్తుతో పంపుకొనవలెను. సదరు టెండరు సెట్ యొక్క ఖరీదు "847, Deposits of Local Funds. (e) Panchayat Body Funds. (i) Village Panchayat Funds, Ramachanderapuram." అను ఖాతాకు జమ కట్టవలెను. ఈ క్రింద వివరించిన ప్రకారము టెండరు షెడ్యూళ్ల అమ్మకపు పన్ను మరియొక చలానాద్వారా చెల్లించవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు, అమ్మకపు పన్ను సొమ్ము, యే పరిస్థితులలో కూడా తిరుగు జమ ఇవ్వబడదు. టెండరుఫారములకు దరఖాస్తులు అందుకొనబడు కడపటి తేదీ 29 5 75 మరియు వేళ: సా 3 గంటలు.

టెండరు అందుకొనుటకు నిర

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు: ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి

కర్నూలుజిల్లాపరిషత్ చైర్మన్ విమర్శ

కర్నూలు, మే 18: శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు మొదటి జనరేటింగ్ యూనిట్ 1977 నాటికి పూర్తి అయ్యే సూచనలు కనిపించడం లేదని కర్నూలు జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీ ఎమ్. లక్ష్మీకాంతరెడ్డి ఇక్కడి పత్రికా విలేఖరులతో అన్నారు.

ప్రాజెక్టు పని ఆశించిన మేరకు జరగటం లేదని వగానికి గడం వెనక బడుతున్నదని శ్రీ రెడ్డి అన్నారు. పని ఈ రకంగా మందకొడిగా కొనసాగితే ఈ ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందో కూడా చెప్పలేము అన్నారు

ప్రాజెక్టు పని ఆంధ్రప్రదేశ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అజమాయిషీలో జరుగుతున్నది ఈ కార్పొరేషన్‌వారు చిన్న చిన్న కంట్రాక్టరులకు పనులు అప్పగించారు. రోజుకు 700 యూనిట్ల పని కొనసాగవలసివుంది. కాని 145 నుంచి 185 యూనిట్ల పని మాత్రమే అవుతున్నది. ఈ పనిని పెద్ద కాంట్రాక్టర్లకు ఇచ్చినట్టయితే మరింత శీఘ్రంగా పూర్తి అయివుండేది.

రోజుకు 700 యూనిట్ల త్రవ్వకం జరగటానికి దాదాపు వాలుగు వేల మంది కార్మికులు కావాలి. చిన్న కాంట్రాక్టర్లకు పని అప్పగించినందువల్ల వెయ్యిమందికంటె ఎక్కువ పని చెయ్యడం లేదు. వాళ్లుకూడా వారానికి మూడు రోజులే పని చేస్తున్నారు.

ఇప్పుడు మన రాష్ట్రానికి 840 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కావాలి. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి అయితే సగం విద్యుచ్ఛక్తి కొరత తీరుతుంది.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి 1963 లో శంకుస్థాపన జరిగింది. ఈ పథకానికి మూడు పంచవర్ష ప్రణాళికలో రు.38.49 కోట్లు కేటాయించబడింది. 1972నాటికి ప్రాజెక్టు పూర్తి అవుతుంది. అనుకున్నారు.

ప్రధాని వద్దకు ఆంధ్ర రైతుల రాయబారం

కాకినాడ, మే 18: అన్ని రాష్ట్రాలలోనూ భూపరిమితి చట్టాలు ఒకే విధంగావుండాలనీ, ఆంధ్రప్రదేశ్ భూపరిమితుల చట్టంలోని అవకతవకలను తొలగించాలనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో వాదాడి నచ్చచెప్పి ఒప్పించే నిమిత్తం ఆంధ్రప్రాంతం నుండి 750 మంది రైతులు నిన్న యిక్కడినుండి ప్రత్యేక రైలులో ఢిల్లీకి బయలుదేరారు.

ఉత్తరాన శ్రీ కాకుళం నుండి దక్షిణాన నెల్లూరు జిల్లా వరకూ గల ప్రాంతంలోని అన్ని జిల్లాల రైతులూ గల ఈ కర్షకప్రతినిధి బృందానికి మాజీ మంత్రి శ్రీఆర్.రామలింగరాజు నాయకత్వం వహిస్తున్నారు.

శ్రీ రాజు పత్రికలవారితో మాట్లాడుతూ మైనర్లకూ స్త్రీలకూ ఆస్తిలో వాటా నిరాకరించటం చాల అన్యాయమని అన్నారు.

రైల్వే అధికారులు మరికొన్ని సీట్లు ఏర్పాటు చేస్తే యింకా ఎక్కువ మంది రైతులు ఈ రాయబారంలో పాల్గొని వుండేవారని ఆయన అన్నారు.

రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు: పలుప్రాంతాల్లో ఆస్తి నష్టం

హైదరాబాదు, మే 18 : ఒంగోలు జిల్లా కారంచేడులో మొన్న పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. 14వ తేదీ అర్ధరాత్రిదాటు దానిని ఆనుకుని వున్న పశువుల కొట్టం తగులపడింది. ఉధృతమైన గాలి కారణంగా మంటలు సర్వత్రా వ్యాపించి 95 పూరి పాకలు, 118 పశువుల కొట్టాలు, 209 గడ్డిమేటలు, భస్మీ పటలమయ్యాయి. చీరాల, తెనాలి, గుంటూరునుంచి అగ్నిమాపకదళాలు హుటాహుటి ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లాయి మనుషులెవరూ చచ్చిపోలేదు కాని, రు. 4, 82, 000 ఆస్తి నష్టం జరిగింది. ప్రమాదానికి గురి అయినవారికి సహాయ కార్యక్రమాలు మొదలు పెట్టారు.

శ్రీకాకుళం జిల్లా గొప్పిలి గ్రామంలో సంభవించిన మరో అగ్ని ప్రమాదంలో77 ఇళ్లు, 18 పశువుల కొట్టాలు దహనమై పోయాయి. శ్రీ మద్దన రామారావు వంట గదిలో లేచిన ఈ మంటలు ఆ ప్రాంతాన్నంతా తుడిచి పెట్టాయి. రు. 2, 35, 000ఆస్తి నష్టం. అంచనా వేశారు ఇదే గ్రామంలో రెండు వారాల క్రితం ఒక పెద్దఅగ్నిప్రమాదం జరిగింది. బాధితులకు సహాయ కార్యక్రమాలు ఆరంభించారు.

పండితాపురంలో

హైదరాబాదు, మే 18 : ఖమ్మంజిల్లా పండితాపురంలో అగ్నిప్రమాదానికి గురిఅయి మొత్తం 88 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. మొట్టమొదట శిరికొండ నాగయ్య అనే అతని గుడిసెకు నిప్పంటుకుంది. అది మొత్తం 88 ఇళ్లను తుడిచి పెట్టేసింది.

ఈ ప్రమాదంలో 19 పశువులకొట్టాలు దగ్ధమైపోయాయి. ఒక పురి ధాన్యం నాశనమైంది. 2 ఆవులు, 2 గేదెలు కాలిపోయాయి. దాదాపు మూడులక్షల వరకు నష్టం వాటిల్లినట్టు అంచనా వెయ్యబడింది.

బాధితులకు జిల్లా కలెక్టరు, ఎల్లందు తాలూకా తాసిల్దారూ తగు సహాయం చేశారు. రు. 500, రు. 200, రు. 1509 ల కలప సహాయంగా ఇవ్వబడినాయి.

ఖమ్మంజిల్లా అన్నపరెడ్డిపల్లిలో సంభవించిన మరో అగ్నిప్రమాదంలో 500 పూరిపాకలు ధ్వంసమయ్యాయి. రు 20లక్షల వరకు నష్టం కలిగివుంటుందని అంచనా.

సెక్సుహాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా. A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.M.F.U(CEYLON) R.A.M.P
నవకళ్యాణ్ మ్యూజియంరోడ్, విజయవాడ 2 (A.P)

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు.

వివాహమహోత్సవం వాయిదా

వరుడు: చి/ కామరాజు | వధువు: చి/ సౌ/ కాత్యాయిని

తేది 21—5—75న ఉ. 9—50 నిల.కు పై వధూవరులకు కాకినాడలో జరుగవలసిన వివాహము అనివార్య కారణముల వలన వాయిదా వడినదని యిందు మూలముగా అశేష బంధుమిత్రులకు తెలియజేయడమైనది ఇట్లు

వి. వి. ఎస్. పాత్రుడు
గుజ్జారి నారాయణరావు
(రిటైర్డ్ ఇన్‌కంటాక్సు ఆఫీసర్, కాకినాడ.)

విద్యుత్ చౌర్య నిరోధానికి సంచార న్యాయ స్థానాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 18: విద్యుచ్ఛక్తి దొంగతనాన్ని గట్టిగా నిరోధించటానికి సంచార న్యాయ స్థానాలు నెలకొల్పి, ఆటువంటి వాడకం దారులను కటినంగా శిక్షించేందుకు పట్టబద్ధమయిన అధికారాలు పొందడం గురించి రాష్ట్ర విద్యున్మండలి తీవ్రంగా ఆలోచిస్తున్నది.

మండలి అధ్యక్షుడు శ్రీ నార్ల తాతారావు నేడిక్కడ పత్రికా ప్రతినిధులసమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలోవిద్యుచ్ఛక్తి దొంగతనం పట్ల ఆందోళన వెలిబుచ్చారు. గత ఏడాది పట్టుకున్న కేసులలో కోటి రూపాయలకు పై మేరకు విద్యుత్ చౌర్యం జరిగినట్లు విద్యున్మండలి అంచనా వేసింది. రాష్ట్రంలో హైదరాబాదు, వరంగల్లు, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడప పట్టణాలలో ప్రస్తుతం ఈ సంబంధమయిన నేరపరిశోధన విభాగాలు పనిచేస్తున్నాయి. అయితే ప్రస్తుతం చట్టం అనుమతించే శిక్షవలన ఈ నేరాన్ని నివారించడం పూర్తిగా సాధ్యం కావడం లేదని శ్రీ తాతారావు అభిప్రాయపడ్డారు. అందువలన విద్యుచ్ఛక్తి చట్టాన్ని తగు విధంగా సవరించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ లోగా విద్యుత్ దొంగతనం జరిగేసందర్భాలలో వాడకం దారుల కనెక్షన్లు తెంచివేయాలనే ప్రతిపాదనను కూడా ఆయన పరిశీలిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ దొంగవాడకం సరఫరా లోపాలవలన 28 శాతం విద్యుత్తును బోర్డు నష్టపోతున్నట్లుఆయన పేర్కొంటూ ఈ నష్టాన్ని కనీసం 20 శాతానికయినా తగ్గించేందుకు రు. 50 కోట్ల పథకం ఒక ప్రభుత్వానికి తామునమర్పించామనీ, అయితే ఇంత ద్రవ్య వినియోగం కూడా అవసరంలేకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏవయినా వున్నవేమో ఆలోచన జరుపుతున్నామని శ్రీ తాతారావు పేర్కొంటూ 'ట్రెమ్ స్విచ్' అనే పరికరంతో ఇది కొంతసాధ్యమని భావిస్తున్నామనీ, త్వరలో ఈ పద్ధతిప్రవేశపెట్టవచ్చునని నూచించారు. రాష్ట్రంలో వున్న 275 వేల వ్యవసాయ పంపుసెట్లకు పరిశ్రమలకు ముఖ్యంగా, ఈ స్విచ్‌లు అమర్చవచ్చునన్నారు.

విద్యుత్ చౌర్యాన్ని అరికట్టడంలో విద్యున్మండలితో ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పౌరసంబంధాలసిబ్బందిపాత్ర: హార్ట్‌లీ శిబిరంలో ఉద్బోధ

విశాఖపట్నం, మే 18: పౌర సంబంధాధికారులు ప్రభుత్వానికి వెనుదన్నుముకవంటివారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని గూర్చి ప్రజలకు తెలియజేయడం వారి విధి. ఈ విధినిర్వహణలో వారు ప్రముఖ పాత్ర నిర్వహించాల్సి ఉంది అని టూరిజం శాఖ మంత్రి డా. పి. హెచ్. దేవానందరావు నిన్న హార్ట్లీ కొండలో బ్లాక్ అసిస్టెంట్ పౌర సంబంధాధికారుల శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

పౌర సంబంధాలలో వచ్చిన ఆధునిక విధానాలను అవగాహన చేసుకుని పత్రికాసంబంధాలలో ఉత్తమ ప్రమాణాలను పెంపొందించడానికి వీలుగా పౌర సంబంధాధికారులకు శిక్షణ ఇవ్వడానికి సమాచార, పౌర సంబంధ శాఖ ఆధ్వర్యంలో యీ శిక్షణ శిబిరం మూడు రోజులు నిర్వహించబడుతున్నది. సభకు అధ్యక్షత వహించిన సమాచార పౌర సంబంధశాఖ డైరెక్టరు, శ్రీమతి శ్రీరాజ్యం సిన్హా అక్షరాస్యత తక్కువగా ఉన్నమనదేశం వంటి పెద్ద ప్రజాస్వామిక దేశాలలో పౌర సంబంధాలు ముఖ్యమైన పాత్ర నిర్వహించాల్సి ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలనుఆకర్షణీయమైన పద్ధతులలో గ్రామీణప్రజలు ఎక్కువ బాధ్యతలు నిర్వహించడ్డానికి వీలుగా ఉత్సాహం కలిగించేరీతిగా ప్రచారం చేయాల్సి ఉంటుందన్నారు.

డిప్యూటి డైరెక్టరు శ్రీ టి. డి. జగదీశన్ టూరిజం మంత్రికి స్వాగతంచెబుతూ సమాచార, పౌర సంబంధశాఖ యిటువంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం యిదేమొదటి సారి అని, సమావంలోని మూడు జిల్లాలను బృందాలుగా చేసి యికముందు శిబిరాలను ఏర్పాటు చేస్తారని అన్నారు. పత్రికా సంబంధాల విషయంలో శిక్షణయివ్వడం యీ శిబిరం వుద్దేశం అని అన్నారు.

లిజ్జత్ పాపడ్

అతి స్వల్పకాలమయిన ఒక సంవత్సరము లోపుననే యింత చక్కగా మా హైదరాబాద్ బ్రాంచిని స్థాపించుటకు తమ సహకారమును యిచ్చినటువంటి హైదరాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరిని అభినందించుటకు మేము యీ తరుణమును వినియోగించుకొనుచున్నాము.

మేము వైభవముగా

మా ప్రథమ వార్షికోత్సవమును

తేది 20 మే 75 సాయంత్రము 6 గంటలకు జరుపుకొనుచున్నాము.

స్థలము: కోమటివాడి, దబీర్‌పురా, హైదరాబాద్-24 (ఏ.పి.)

ఫోన్ నెంబరు: 43597/48000

అధ్యక్షులు: శ్రీమతి ఎం. లక్ష్మీదేవి
(ఆంధ్రప్రదేశ్ స్త్రీ శిశు సంరక్షణ శాఖామంత్రిణి)

ప్రధాన అతిథి: శ్రీ పి. నరసారెడ్డి
(ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖామాత్యులు)

వార్షికోపన్యాసకులు: శ్రీ కే. కే. రెడ్డి
(ఆంధ్రప్రదేశ్ ఖాదీ & గ్రామ పరిశ్రమల బోర్డు అధ్యక్షులు)

మా మిత్రబృందము, శ్రేయోభిలాషులు, వర్తకులు, యెల్లరూ ఆ దినము సాయంత్రము 6 గంటలకు మా కార్యక్రమమునకు విచ్చేయగోరుచున్నాము.

REGD. T.M. REGD. T.M. REGD. T.M.

శ్రీ మహిళా గృహ ఉద్యోగ్ లిజ్జత్ పాపడ్
(ఖాదీ & గ్రామ పరిశ్రమల కమిషన్ వారిచే గుర్తింపబడినది)

* బొంబాయి-2 * బొంబాయి-4 * వడాల (బొంబాయి-31) * ములంద్ (బొంబాయి-80) * బంద్రా (బొంబాయి-50) * కాందివలి (బొంబాయి-67) * వాలోడ్ * పూనా-4 * వరననగర్ * రామనియ (కచ్) * జబల్‌పూరు * కలకత్తా * అమరావతి * హైదరాబాదు

రాష్ట్ర భూదాన యజ్ఞ సమితి

మండలి కార్యదర్శి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 18: ఇటీవల ఇక్కడ యేర్పాటయిన రాష్ట్ర భూదాన యజ్ఞసమితికి ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞమండలి కార్యక్రమాలతో ఎట్టి సంబంధం లేదని భూదాన యజ్ఞ మండలి కార్యదర్శి శ్రీ డి. లక్ష్మణరావు నేడొక పత్రికా ప్రకటనలో తెలియ జేశారు.

శ్రీ ఉమ్మత్తల కేశవరావు సంయోజకుడుగా కొన్ని రోజుల క్రితం రాష్ట్ర భూదానయజ్ఞ సమితి ఏర్పడిన విషయం తెలిసినదే.

అయితే శ్రీ లక్ష్మణరావు ఈ సందర్భంలో ఒక వివరణ జారీ చేస్తూ, తమ మండలి భూములలో భూదాన యజ్ఞ సమితికి సంబంధం లేదని భూదానయజ్ఞ మండలి ఆచార్య వినోబాభావేతో సంప్రదించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెలకొల్పిన సంస్థ అనీ చెప్పారు. అందువలన రాష్ట్రంలో భూదాన్ భూముల విషయమై భూదానయజ్ఞ సమితికి దానకర్తలతోగానీ, భూములు పొందేవారితోగానీ జరిపే లావాదేవీలకు మండలి బాధ్యత ఏమీ వుండదని కూడా ఆయన స్పష్టం చేశారు.

తమ సంస్థకు పోటీ సంస్థగా భూదాన సమితి ఏర్పాటయినదని భూదాన మండలి వర్గాలు చెబుతున్నాయి. ఇది సరికాదని సమితి సభ్యులయిన శ్రీ కోదాటి నారాయణరావు ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు

భూదాన ఉద్యమ రజతోత్సవాల సందర్భంలో, ఉద్యమాన్ని మూర్చి ప్రజలలో విస్తృతంగా ప్రచారం జరిపి, పేదలచేత భూములకోసం దరఖాస్తులు పెట్టించడం కోసం, భూదాన యజ్ఞమండలి స్థాయిలో ఆదరఖాస్తులు త్వరితంగా పరిశీలన జరిపించి పట్టాలు ఇప్పించడంకోసం భూపరిమితి చట్టం అమలులో ప్రభుత్వంతో తోడ్పడడం వంటి లక్ష్యాలకోసం ఏర్పడిన అనధికార సంస్థ భూదాన యజ్ఞ సమితి అని ఆయన వివరించారు అందువలన సమితి ఏర్పాటును బోర్డువారు అపార్థం చేసుకున్నారేగానీ, వివాదమేమీలేదని శ్రీ నారాయణరావు చెప్పారు

విద్యుత్ సప్లైలో అవ్యవస్థ

ప్రొద్దుటూరు రైతుల ఆందోళన

ప్రొద్దుటూరు, మే 18 : విద్యుచ్ఛక్తి సరఫరా సరిగ్గా లేకపోవడంచేత ఇక్కడ పంటలన్నీ వాడయిపోతున్నాయి. విద్యుచ్ఛక్తి కొరతను నివారించడానికి సత్వర చర్యలు

తెలుగు జాతికి విశ్వదాత యెనలేని సేవలు:

ఆకివీడు సభలో జోహార్లు

ఆకివీడు, మే 18 : పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడులో దేశోద్ధారక కళాప్రపూర్ణ విశ్వదాత, శ్రీ కాశీభట్ల నాగేశ్వరరావుపంతులు గారి 108వ జయంతి ఉత్సవ సందర్భమున ఏర్పాటుచేసిన సభకు, ప్రముఖ నవలా రచయిత శ్రీ కొప్పర్తి రామారావు అధ్యక్షత వహించారు భీమవరంన్యాయవాది శ్రీ గూడూరి రంగారావు సభను ప్రారంభించి నాగేశ్వరరావు పంతులు గారు ,తెలుగుజాతికి,, ఎన లేని సేవచేశారు అని తెలుగులో మొట్టమొదటి పత్రికగా, ప్రారంభించి నేటి వరకు 7 దశాబ్దాలుగా నిరాటంకంగా నిర్వహించిన ఘనత ఒక పంతులుగారికి, వారి అల్లుడు స్వర్గీయ శ్రీ శంభుప్రసాద్‌గారు, మనుమలు శ్రీ రాధాకృష్ణ, శ్రీ నాగేశ్వరరావు గార్లకు దక్కినదని వారిని అభినందించుచూ ఉపన్యసించారు

భీమవరం పంచాయితీ వైస్ చైర్మెన్ న్యాయవాది శ్రీ పంచన చంద్రశేఖరరావు మాట్లాడుచూ, విశ్వదాత చేసిన గుప్తదానాలను, పత్రికద్వారా తెలుగు ప్రజలకు చేసిన కృషి, మనమెంతైనా వారికి ఋణపడి ఉన్నామని శ్రీ పంతులు గారి విగ్రహాన్ని విజయవాడలో ఆవిష్కరించుటకు చేసిన నిర్ణయాన్ని వారు అభినందించారు.

సభాధ్యక్షులు శ్రీ రామారావు మాట్లాడుచూ, శ్రీ నాగేశ్వరరావుగారు, తెలుగుదనానికి వన్నె తెచ్చిన ఘనత వారికే ఒక్కనదని, సాహిత్య, సేవలో కూడ పంతులు గారిది అందెవేసినహస్తం అని ఎంత మంది రచయితలను ప్రోత్సహించి వృద్ధిలోకి తీసుకువచ్చారని ఆటి మహా నాయకుని కంచు విగ్రహాన్ని విజయవాడలో ఆవిష్కరించుచున్నామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావును అభినందించుచూ, శ్రీ నాగేశ్వరరావుపంతులుగారి ఆవరణలో (గాంధీ నగరం వద్ద) విగ్రహ ఆవిష్కరణ చేయుట ఉత్తమమని వివరించారు.

జర్నలిస్టుల సంఘం తరపున ఎం. డి. రఫీ, శ్రీ బొల్లా వెంకటేశ్వరరావు మొదలగు వారు దేశోద్ధారకుని త్యాగనిరతిని కొనియాడి పత్రికా విలేఖరి శ్రీ కిమిడి రామకృష్ణ రావు ఎందుచ మ్మురణ చేసిరి



భారతదేశానికి పవర్ టిల్లర్ అవసరం

రైతుకు 'మిట్సుబిషీ' కావాలి

భూ పరిమితి పథకానికి చక్కని జవాబు మిట్సిబిషి పవర్ టిల్లర్. 10 ఎకరముల ప్రమాణంలో గల చిన్న కమతాలకు ఇది ఎంతో సహాయకారి. మెట్టభూములను దున్నడం, వల్లం భూములను పదునుచేయడం, ఒకటన్నువరకుగల బరువులాగడం, క్రిమిసంహారక మందులువల్లడం, నీటిని తోడటం, కలుపు తీయడం, గడ్డి కోయడంవంటి పనులు చేస్తుంది. ఒక రోజుకు 2 ఎకరముల భూమిని సులభంగా దున్నగలదు.

మాగాణి భూల్లో పరిసాగుకు, బురదలో భారీయంత్రాలు కృంగిపోయే నేలలకు ఇది మిక్కిలిఉపయోగకారి. విద్యుత్ కోతగల ఈ కాలంలో మీకు నీటిని తోడుటకు ఇది ప్రత్యామ్నాయంగా వుపయోగపడుతుంది.

యాంత్రికపరమైన చిక్కులు ఎదుర్కొన్నప్పుడు దేశమంతటా గల మా డీలర్ల సేవను మీరు వెంటనే వుపయోగించుకోవచ్చును విడి భాగములు సమృద్ధిగా దొరుకుతాయి

పూర్తి వుత్పత్తి స్థితిమత వున్నందున మిట్సుబిషి పవర్‌టిల్లర్ల కొరతను ఎదుర్కోవలసిన పనిలేదు వెంటనే డెలివరిఇవ్వబడుతోంది

టిల్లరును గురించిన ఇతర వివరములకు, వాణిజ్య, భూమిఅభివృద్ధి బ్యాంకులు యిచ్చే సదుపాయవివరాలకోసం మా డీలర్ను నేడే సంప్రదించండి

వి.ఎస్.టి టిల్లర్స్ ట్రాక్టర్స్ లి.

మహదేవపుర పోస్టు, బెంగుళూరు-560048

జపాన్‌కుచెందిన మిట్సుబిషి హెవీఇండస్ట్రీస్ సాంకేతికసహకారంతో

ప్రాతినిధ్యం లేనిచోట్ల డీలర్ షిప్‌కు దరకాస్తు చేయవచ్చును

మా 4,000 లు మీవద్ద ఉంటే చాలు ఇదిగో! మీకు చక్కటి మిట్సుబిషి పవర్ టిల్లర్.

ఆ పైన సులభ వాయిదాలపై బ్యాంకు ఋణాల ద్వారా మేము ఏర్పాటుచేయగలము

మా కీ శ్రమ ఎందులకు?

నేడు జపానుదేశంలో పొలాల్లో 35 లక్షల పవర్ టిల్లర్లు పనిచేస్తూవుంటే విశాలమైన ఈ దేశంలో దాదాపు 10,000లు మాత్రమే ఈ రంగంలో వున్నాయి. మన రైతులు పురోగాములైనప్పటికీ ఆర్థికంగా వెనుకబడి యున్నారని మేము భావిస్తున్నాము.

లేఖలు

ఎన్నిరోజులు ఆడాలి ?

అర్యా ! నేటి ఈ ధ్వన్యు పంగ్రతితో మన నిర్మాతలు దొరతి నాకు బాధకరంగా వున్నది తమ గౌరవం కొరకు చిత్రానికి రజత్ వున్నా లేకున్నా శత దినోత్సవాలు రజితోత్సవాలు జరుపు కొంటున్నారు. (ఈ సంగతి నాకు పూర్తిగా తెలుసు) కొందరు నిర్మాతలు— మొహమాటపెట్టో అలిగి — బెదిరించో — వారి మాట నెగ్గించు కొంటున్నారు.

కరెంటు కొరత —థియేటర్లు కొరత ఉన్న ఈ సమయంలో వీళ్ళ చ్యాలు ఎంతవరకు సమర్థనీయం.? —దీని వల్ల ఎని చిత్రాల నిడుదలలు వాయిదా పడు చున్నవి?

దేశంవారు ఎంత వృథా అవుతున్నారు?
ఎమ్ చక్రపాణి, ఇం.నెం.1.4.927ఎ
హైదరాబాద్, భాకారం.

పెద్దల గౌరవం

అర్యా ! మనదేశంలో గాంధి,నెహ్రూ వంటి ఎందరెందరో నాయకులు పరిపాలించి మంచికీర్తిని తెచ్చి పెట్టుకునారు కాని నేటోరోజుల్లో ప్రతి చినవారిదగ్గరుంచి ప్రతి పెద్దవారి వరకు మన నాయకుల గౌరవాన్ని పోగొట్టేస్తున్నారు. ప్రతి చిన్నవారికి కూడా, పెద్దలు, వాళ్ళకు పేర్లిస్తూ యున్నారు ముఖ్యంగా చిన్న తరగతి వారి పాఠ్యపుస్తకములు నుండి పెద్దతరగతివారి పాఠ్యపుస్తకముల వరకు "జన్మించాడు" 'నడ్చాడు", "చేసే వాడు" వాడు అన్న చిపరి పదముతో చదివించుచున్నారు ముఖ్యంగా ఈ విషయము తెలిసిన పాఠ్యగ్రంథ రచయితలు కనీసం పూర్వ నాయకుల గౌరవాన్ని నిలబెట్ట వలసిందని యిందు మూలముగా కోరుచున్నాను

ఎం ఎ హాస్టేల్, డక్షిణవీధి, 6వ వార్డు, ఏలూరు—1, ప. గో. జిల్లా (ఆంధ్ర, ప్ర)

అర్థనగ్నం

అర్యా ! నేడు కొంతమంది సినిమా తారల పరిస్థితి ఎంత దిగజారి పోయిందంటే చెప్పడానికి నాకే సిగ్గేస్తుంది. ఆధ్యాత్మిక దేశమనీ, యిన్నిటి ప్రజలు ధార్మిక బుద్ధి గలవారనీ ప్రతిగళ మన దేశంలో అర్థనగ్నంగా చెలామణీ అయ్యే నటకులు యున్నారంటే మన భారత కళాసుతల్లి ఎంత దిగజారి పోయిందో నేను వేరే చెప్పనక్కర లేదు. భారత దేశం కళారంగంలో పూర్వంకంటే ఎంతో అభివృద్ధి చెందింది. దానికే నేను కాదనడం లేదు. కాని ఈ విషయంలో మాత్రం క్షీణించిందని చెప్పక తప్పదు. కావున మన సినిమారంగం చాల వరకు వృద్ధి చెందినా కొంతవరకు మాత్రం (అర్థనగ్న విషయంలో) దిగజారి పోయిందనడం అతిశయోక్తి గాదనుకుంటా.

డింగరి లక్ష్మణాచార్యులు, నల్లూ పగర్, నెక్కొండ.

విజయనగరం: అభివృద్ధి ఎరుగని ఏకైక పట్టణం

స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో అన్ని పట్టణాలూ ఏదోవిధంగా అభివృద్ధి చెందుతున్నా, కళలకూ, విద్యలకూ తరతరాల నుంచీ పేరు గాంచిన విజయనగరం ఏ విధమైన అభివృద్ధీ ఎరుగక ఈనాటికీ అలా నలిచివుంది. పక్కనేవున్న విశాఖపట్నంలో గత రెండు దశాబ్దాలుగా కొన్ని వందల కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి పథకాలకీ వెచ్చించినా విజయనగరంలో పట్టుమని పది లక్షలు కూడా వెచ్చించడం జరుగలేదు. చెప్పుకోదగిన ఒక పెద్ద పరిశ్రమకాని, ఒక కొత్త కార్యాలయంకాని ఈ రెండు దశాబ్దాలలోనూ విజయనగరానికి రాలేదు. సరికదా వున్న జిల్లా పోలీస్ కార్యాలయం, జిల్లా ఆటవీశాఖ కార్యాలయం వంటి కొన్ని కార్యాలయాలు అప్పుడూ అప్పుడూ శ్రీకాకుళానికి తరలించడం జరిగింది.

విజయనగరం కేంద్రంగా ఒక కొత్త జిల్లా రూపొందించాలనే ప్రతిపాదన ఒక దశాబ్దం కిందటి నుంచీ వుంది. ఈ కొత్త జిల్లా గురించి కొంతకాలం కీ. శే. బి. వి. పంజీవరావుగారు, తరువాత కొంతకాలం శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గారు ఉద్యమం సాగించారు. ఒకస్థాయిలో ఈ విజయనగరం జిల్లా ఏర్పడినట్లే ఈ ప్రాంతం ప్రజలంతా భావించారు. కాని ఈ ప్రతిపాదన 1967లో తారస్థాయికి చేరుకుని అడుగుకే పడిపోయింది. శ్రీ పి. వి. జి. రాజుగారి వర్గానికి వ్యతిరేకంగా శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు విజయనగరం నుంచి శాసన సభకు పోటీ చేసినపుడు నాటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు విజయనగరం ప్రకాశం పార్కులో ఒక బ్రహ్మాండమయిన ఎన్నికల సభలో ప్రసంగిస్తూ శ్రీ భాట్టం శ్రీరామమూర్తిని గెలిపిస్తే విజయనగరం జిల్లా తప్పక వస్తుందని ప్రకటించారు. ఆ నాటి ఎన్నికలలో శ్రీ భాట్టం ఓటమి చెందడంతో విజయనగరం జిల్లా ప్రతిపాదన పూర్తిగా అడుగున పడింది. ఆ నాటి నుంచీ ఈ నాటి వరకూ ఈ విషయం గురించి ప్రస్తావన కూడా ఎవరూ చేయలేదు. విజయనగరం అభివృద్ధి అవడానికి ఈ అవకాశంకూడా ఈ విధంగా అడుగునపడింది.

నాటికీ—నేటికీ కూడా విజయనగరం ప్రాంతం అంతా శ్రీ పి. వి. జి. రాజుగారి వలుకుబడికి లోనూ ఆయే వుంది. వారు పూనుకోనిదే ఏ ఉద్యమం ఈ ప్రాంతంలో సగ్గదు, వారు సొంతపార్టీ విడచి కాంగ్రెసులో చేరిన నాటి నుంచీ ఉద్యమాలను నడుపడం పూర్తిగా విరమించారు. పైగా వారిది అంతర్జాతీయ దృక్పథం అవడం వలన విజయనగరం అభివృద్ధిగురించి అట్టే పట్టించుకోరు, శ్రీ పి. వి. జి. రాజు గారిని అంటిపెట్టుకునివున్న స్థానిక నాయకులు కూడా వారి అడుగుజాడలలోనే నడుస్తూ వుంటారు.

పట్టణంలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా నేటికీ రాలేదు, స్థానిక నాయకులు ఈ విషయం పట్టించుకోరు, ఈ వూరిలో కూడా మాట వరసకి ఒక "పారిశ్రామిక వాడ" వుంది, ఇది దశాబ్దం అయినా ఎదుగు బొదుగూ లేదు. ఇటీవల పురపాలక సంఘం మాత్రం కొన్ని పట్టణాభివృద్ధి పథకాలను రూపొందించి వాటిని అమలుచేయడానికి పూనుకొంది. ఇందుకు ముఖ్యకారకులు పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ శ్రీ బి. పెదకాపుగారు కొన్ని అభివృద్ధి పథకాలు తయారుచేసి వాటి అమలుకు ఒక వైపు ప్రభుత్వాన్ని అర్థించడమే కాక, మరొక వైపు స్థానికులందరినీ సమీకరించి వారిని కార్యోన్ముఖులను చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారు.

ప్రస్తుతం పురపాలక సంఘ ఆవరణలో వున్న విశాలమైన స్థలంలో 3500 చ.గ.జా లో "L" రూపంలో రెండు తన్తుల భవనం రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించడానికి ఒక పథకం రూపొందించబడింది. ఈ భవనంలో క్రింద ఒక భాగంలో రెస్టారెంటు, లాడ్జింగులు, మరొక భాగంలో షాపింగ్ సెంటర్ నెలకొల్పడానికి, మేడభాగంలో సినిమాథియేటర్ ఏర్పాటు చేయడానికి నిర్మించబడింది. పురపాలక సంఘభవనానికి వెనుకవున్న ఖాళీస్థలంలో ఒక భవనం కట్టడానికి సిండికేట్ బ్యాంకు వారు ఒక లక్ష రూపాయలు అప్పుయివ్వడానికి, భవన నిర్మాణం అయాక ఆ భవనాన్ని నెలకు రు. 2000 — అద్దెకు వీరుకొనడానికి సిండికేట్ బ్యాంకువారుఅంగీకరించారని స్పెషల్ ఆఫీసర్ శ్రీ పెదకాపు తెలియ చేశారు. ఇదికాక పార్కులో సర్కసు పార్కుగా పిలువబడుతున్న విశాల స్థలంలో 3 అంతస్థులు కలిగిన ఒక పెద్ద భవనం నిర్మించి అందులో "మల్టీయల్" కాంప్లెక్స్" నెలకొల్పడానికి పథకం తయారుచేశారు. ఇందులో క్రింద భాగంలో 100 షాపు గదులూ రెండవ అంతస్థులో 10, 15 ఆఫీసులు నెలకొల్పుకోడానికి వసతి దుపాయం, మూడవ అంతస్థు అంతా పురపాలక సంఘ కార్యాలయం వుంటుంది. దానికి రూ. 20 లక్షలు ఖర్చు అవుతుంది. దీని పక్కనే రూ. 5 లక్షల వ్యయంతో ఒక కమ్యూనిటీహాలు (కళ్యాణ మంటపం) కూడా నిర్మించడానికి పథకం చేసేవారు. పై పూనిచిన పథకాలు అమలుకి కావలసిన పనాన్ని ప్రభుత్వం నుంచి, కొన్ని వాణిజ్య సంస్థల నుంచి, కొందరు దాతల నుంచి సమకూర్చడానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నారు.

తారల పరిస్థితి ఎంత దిగజారి పోయిందంటే చెప్పడానికి నాకే సిగ్గేస్తుంది. ఆధ్యాత్మిక దేశమనీ, యిన్నిటి ప్రజలు ధార్మిక బుద్ధి గలవారనీ ప్రతిగళ మన దేశంలో అర్థనగ్నంగా చెలామణీ అయ్యే నటకులు యున్నారంటే మన భారత కళాసుతల్లి ఎంత దిగజారి పోయిందో నేను వేరే చెప్పనక్కర లేదు. భారత దేశం కళారంగంలో పూర్వంకంటే

శ్రీ గురుజాడ సూర్యనారాయణమూర్తి

కోరు, శ్రీ పి. వి. జి. రాజు గారిని అంటిపెట్టుకునివున్న స్థానిక నాయకులు కూడా వారి అడుగుజాడలలోనే నడుస్తూ వుంటారు.

"యశోదకృష్ణ" శతదినోత్సవం

విజయవాడ, మే 18 : ఏప్రిల్ పదిహేడవ తారీఖున "యశోదకృష్ణ" శతదినోత్సవం నేడు విజయవాడ అలంకార్ థియేటర్‌లో కన్నుల పండువగా జరిగింది. ఈ సభకు శ్రీ పి. పుల్లయ్య అధ్యక్షత వహించారు.

ప్రముఖ నటుడు కృష్ణ ఈ చిత్రంలోని కళాకారులకు, సాంకేతిక నిపుణులకు బహుమతి ప్రదానం చేస్తూ, ఈ చిత్ర విజయానికి కారకులైనవారందరినీ అభినందించారు. చలనచిత్ర సంగీత కేంద్రమైన విజయవాడ చిత్ర నిర్మాణ కేంద్రంగా కూడా అభివృద్ధి చెందవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ కృష్ణ ప్రస్తావిస్తూ, తాను హైదరాబాదులో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి వ్యతిరేకిని కానని కూడా స్పష్టం చేశారు. విజయవాడలో నిర్మాణ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలన్నారు.

సభాధ్యక్షుడు శ్రీ పుల్లయ్య మాట్లాడుతూ ఇప్పుడు చిత్రాలు శతదినోత్సవం చేసుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఆంధ్రదేశంలో పురాణాల మీద ఎక్కువ నమ్మకం కలదని, అందుచేత "యశోదకృష్ణ" శతదినోత్సవం చేసుకోవడంలో ఆశ్చర్యం లేదన్నారు.

శ్రీయుతులు ఉప్పశ్రీ సి. నారాయణరెడ్డి, వింజమూరి లక్ష్మి ఈ చిత్ర వైశిష్ట్యాన్ని చిత్ర దర్శకుడు సి. యస్. రావు, రచయిత ఆరుద్ర, కళాకారులు చూపిన ప్రతిభను శ్లాఘించారు.

ప్రారంభంలో నవయుగ ఫిల్మ్స్ తరపున శ్రీ కాట్రగడ్డ నరసయ్య స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్. మురళీకృష్ణ సన్మాన పత్రం చదివారు. ఆరు కేంద్రాల్లో శతదినోత్సవం చేసుకున్న ఈ చిత్ర నిర్మాత సి.హెచ్. ప్రకాశరావు, ఎంపిలేదారులు నవయుగ తరపున శ్రీ ప్రభాస్ పిల్లలు స్వీకరించారు. ఈ చిత్రంలో నటించిన శ్రీమతి జమున, రామకృష్ణ, గుమ్మడి, కృష్ణ కుమారి చంద్రమోహన్ ప్రభృతులు, దర్శకుడు సి. యస్. రావు, సంగీత దర్శకుడు ఎస్. రాజేశ్వరరావు, రచయిత ఆరుద్ర, నారాయణరెడ్డి, శ్రీశ్రీ, కొసరాజు, స్టీబాక్ గాయని పద్మజ, మొదలగు రాజు, ప్రభృతులు కూడా పిల్లలు స్వీకరించారు. ప్రారంభంలో ఈ చిత్రంలో కంస పాత్రధారి స్వర్గీయ ఎస్. వి. రంగారావుకు స్మృతి చిహ్నంగా సభ్యులు ఒక నిముషం మౌనం పాటించారు.

మాడూరిసమస్య

రామవరం కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరికి మూడు పాలసేకరణ కేంద్రాలు. పశువుల అస్పత్రి లేదు.

— సుర్లిడి చంటిరెడ్డి, బుల్లి వెంకటరెడ్డి కునూరుడు, రామవరం, వయా కుతుకులూరు. రామచంద్రపురంతాలూకా తూ. గో. జి.

పైడిపెల్లి సమస్య

మా వూరు వరంగల్‌కి 3 కి. మీ. దూరంలో వుంది. మాది గ్రామపంచాయితీ అయితే గ్రంథాలయం లేదు. (రేడియో కూడా లేదు సెంట్రాయిల్ కార్యాలయంలో.)

— కె. రామాచారి, మిత్రులు, కేర్ సుభాష్ యూత్ క్లబ్, పైడిపల్లి, వరంగల్ తాలూకా, జిల్లా.

భీమవరంలో స్టాండ్

దినమూ సుమారు పదివేల మంది ప్రయాణం చేస్తారు కాని మా వూరి బస్ స్టాండులో పట్టుమని పదిమంది కూర్చునేందుకు సౌకర్యం లేదు

— దండే జాన్ విల్సన్, మెకానిక్, రమ్యన్ ట్రాక్టర్ హౌస్, సి పి రోడ్, భీమవరం—1

కుటుంబనియంత్రణ-ప్రభుత్వ పథకాలు-2

గతవారంలో మన దేశంలో జనాభా పెరుగుదల గురించి, కుటుంబనియంత్రణ గురించి కొంతవరకు తెలియజేశాను.

ఈ వారం మన ప్రభుత్వం వారి ఆలోచన పరిధిని గురించి తెలుసుకుందాము.

కాలగతిలో ఏర్పడిన కుటుంబ నియంత్రణ (గర్భనిరోధక) పథకాల మార్పులు

మిగతా సంక్షేమ కార్యక్రమాలలాగే ఈ పథకం కూడా విదేశీ 'మిషనరీ'చే మన దేశంలో మొట్టమొదటిసారిగా ప్రారంభించబడటం కూడా గమనించ తగ్గదే.

"ప్లాన్డ్ పేరెంట్ హుడ్ అస్సోసియేషన్" అనే స్త్రీల సంస్థ మొదటిసారిగా బొంబాయి నగరంలో ప్రారంభించారు. అంటే—నియమబద్ధంగా, దంపతులు తమ కుటుంబాలని పరిమితం చేసుకుని, మంచి ఆర్థిక వ్యవస్థను కలిగి వుండటానికి సహాయపడటమే దీని ముఖ్యోద్దేశం.

మొదటి పంచవర్ష ప్రణాళికలో ఈ పథకం అంత ప్రాధాన్యం చెందలేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక, అంటే 1960—62 సం. ల మధ్య ఈ పథకం 'కుటుంబ నియంత్రణ' రూపేణా వెలుగులోకి వచ్చింది.

ఇలా ఈ పథకానికి ప్రాముఖ్యం రావటానికి రెండు సూదూర కారణాలు వున్నాయి. ముఖ్యంగా 1930—1941, 1951 జనాభా లెక్కల ప్రకారం మన దేశ జనాభా దాదాపు రెండింతలు అయిందని అంచనా. వీరందరికీ ఆహార సమస్య, ఆరోగ్య సౌకర్యాలు, నివసించడానికి వసతులు మొదలైనవి, తర్వాత ముఖ్యంగా వీరికి తగిన ఆర్థిక సదుపాయం కలగటానికై ఉద్యోగావకాశాలు ఏర్పరచటం అనేవి కొన్ని కారణాలని చెప్పవచ్చును.

1963 సం. వరకు కొన్ని 'ఫామిలీ ప్లానింగ్' క్లినిక్‌ల ద్వారా, నిరోధం కావలసిన వారికి మాత్రం అందజేస్తూ వచ్చారు. 1963 సం. లో అమెరికాలో అమలు జరుగుతున్న వ్యవసాయం రంగంలోని 'ఎక్స్‌టెన్షన్' అంటే ఒక కొత్త పద్ధతిని నలుగురికీ అందుబాటులో వుండే విధంగానూ, సులభంగా అర్థమయ్యేటట్టుగానూ, తెలియజేయటం అనే పద్ధతిని అనుసరించి— గర్భ నిరోధక పథకాలలో కూడా ఇదే పద్ధతిని భారీ ఎత్తున ప్రవేశపెట్టారు. ఈ పథకం క్రింద ప్రతి బ్లాకులోనూ వైద్యేతర పనివారలు, తదితరులు నియమించబడతారు. దీని తర్వాత 1965—66 సం. లో మన్లీ అనేదిరోలో గొప్పగా ప్రచారంలోవున్న 'లూప్' ప్రథమం మన దేశం మీద కూడా పడింది. ఒక ప్రత్యేక విమానంలో వైద్య నిపుణులు, సెక్రటరీలు, అమెరికాకు తర్ఫీదుసాంబటంకోరకు తరలి వెళ్ళటం, తిరిగి మన దేశానికి రాగానే ఏదో వింత విషయం తెలుసుకున్నామని మన దేశ పెద్దలకు తెలియ జేశారు. వారు వెంటనే ఆనందంగా పనివారు, కార్లు, జీపులు మొదలైనవి అందజేశారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ గర్భనిరోధక పథకాలకి అతి ప్రాముఖ్యం ఇవ్వటం, ఈ పథకాన్ని 'కింగ్‌పిన్' ఒక విధంగా— మూల విరాట్టు అన్నారు. ఈ పథకానికి దాదాపు 500 కోట్ల రూపాయలు వెచ్చించారు. ఈ కాలంలో ప్రతి ఏటా ఒక నిర్ణీత సంఖ్యలో ఈ గర్భ నిరోధక ఆపరేషన్లు గాని, లేక ఇతర మార్గాలు వాని పనివారు సాధించాలని, ప్రతి ఏటా కనీసం రెండు సార్లయినా కుటుంబ నియంత్రణ వారోత్సవాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది.

మత్తుతం, ఒక కాల పరిమితిలోగా, ఒక నిర్ణీత సంఖ్యా ప్రకారం ఈ గర్భనిరోధక మార్గాలని, ప్రజలచే అవలంబింపచేయడం, తద్వారా జనసంఖ్యను తగ్గించటం— అనేది మాత్రమే ఈ గర్భ నిరోధక పథకాల కర్తవ్యం.

పై విషయాలను నిశితంగా పరిశీలిస్తే— మొదటిసారిగా కొన్ని పట్టణ ప్రాంతాలలో ప్రారంభమైన పథకం, కాలక్రమేణా కొందరు వ్యక్తుల ప్రోద్బలం— అధికార, రాజకీయ దక్షతను చూపించుకునే అవకాశాన్ని కలిగి ద్వాంతనే సుర్దేశ్యంతో నే పే చిత్రంలో నటించాను. అతని పూర్వ జన్మానుసరణంగా అతని ఇష్టానుసారం నటించడానికి ప్రయత్నం చేసాను. నా అనుభవం, శక్తిని మితిలో చేస్తూ

కొందర మిత్రులన్నట్లు హాకావలసినంత అలుపొలున్న విషయం వాస్తవమే. దాన్ని దాచుకోలేంగదా కానీ మేము నటిస్తున్నది మా అనుభవం, మా శక్తిపై నమ్మకం మీదనే.

చంపలిరావుగారు, రాజారావుగారి చిత్రాలకు సంగీతం బాగా చేయరు అని భావించే అభిప్రాయాలు ఈ చిత్రం చూసింతర్వాత ఆ లభిప్రాయాన్ని మార్చుకుంటారని నాకున్నకం వారి స్వర రచన చాలా బాగుందని చిత్రం చూసిన పెద్దలు చెప్పటాన్నే, నేను చిత్రం చూడక పోయినా, సంగీతం బాగుందనే గట్టి లభిప్రాయాన్ని ఏర్పరచు కున్నాను.

గొపీనాథ్, భక్తవత్సలంగారు వచ్చగా వుండాలని, మరిన్ని చిత్రాలు తీసి విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నాను.

నిర్మాతలు అవ్వనాన్ని మన్నించి విచ్చేసిన పత్రికల వారందరికీ కృతజ్ఞతలు."

చిత్ర నిర్మాత, దర్శకుడు, కథకుడు, అయినగొపీనాథ్‌గారు రాజారావుగారి సహృదయతను వెల్లడిస్తూ, వారికి తమ మెప్పుడు ఋణపడి వుంటూవస్తారు. వారితో నే చిత్రలను తీయాలని తనకు, తదమిత్రులు భక్తవత్సలంకు ఆశ అన్నారు. చిత్రం ఒకస్థాయికి రావడానికి ఆవిరత కృషి చేసిన జి. కె.రాజు గారికి (ఎడిటర్), చంపలిరావుగారికి, బి. ఎస్. కృష్ణగారికి (కళ), తదితరులందరికి, పత్రికా ప్రతినిధులందరికి కృతజ్ఞతలర్పించారు గొపీనాథ్.

ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని ఆశించే గొపీనాథ్‌లాంటి స్వకృషులకు ఆ భగవంతుని అండదండలు ఎప్పుడూ వుంటాయని నా నమ్మకం.

చిత్ర విచిత్రం

పత్రికాగోష్ఠిలో నటరత్న ప్రసంగం!

మే 12వ తేదీ హోటల్ పాండ్రువోలో అల్పాహార విందుతోబాటు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు "రాముని మించిన రాముడు"చిత్ర నిర్మాతలు శ్రీయుతులు యు. యం.యస్. గొపీనాథ్., భక్తవత్సలం గార్లు. ఈ సమావేశానికి నటరత్న నందమూరితారగా వేంచేసారు. పత్రికల వారిత ఇష్టాగోష్ఠికి ముందు సంపూర్ణచిత్రాన్ని చూపించారు దర్శకుడు గొపీనాథ్.

చిత్రాన్ని వీక్షించిన పత్రికా ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను తెలుపవలసినదిగా కోరారు.రాజారావుగారు. శ్రీయుతులు ఇంటూరి వేంకటేశ్వరరావుగారు, గొట్టేటి రామారావుగారు, శ్రీధరరావుగారు,

శ్రీకాంత్‌గారు, టి. చంపతిరావుగారు,వెంకట్ గారు, శ్రీనివాస్‌గారు తమ తమ దరణులో చిత్రాన్ని గూర్చి ప్రసంగించారు.

వారి ప్రసంగాలనంతరం రాజారావుగారు ఇలా మాట్లాడారు. "ఒక చిత్రం యొక్క మంచి చెడుల గూర్చి చెప్పుచూపలిసినప్పుడు మనందరం ఒక కుటుంబ సభ్యుల వలే సంతోషంగా, సరదాగా, మనసు విప్పి మాట్లాడుకోవాలి. ఇందులో సంకోచాలకు తావులేదు. సదభిప్రాయాలనే చెప్పాలన్న నిబంధన లేదు. మనం చర్చించుకునే వన్నీ మన మధ్యనే మనలో మాటగా వుంటేనే బాగుంటుంది.

నేను ఈ చిత్రంలో నటించింది ఏడ పేరు ప్రతిష్టను గడించాలని కాదు. సమాజానికి ఏదో సందేశాన్ని అందించాలనేకాదు. ఆత్మవిశ్వాసం, పట్టుదల, ఆశయంవున్న గొపీనాథ్ "వారసత్వం" తరుణంలోనే నన్ను ఆకర్షించాడు. ఆ నాటి ఆతనిపై నాకుగల నమ్మకం, దీకగల అలంటి వ్యక్తి తన దక్షతను చూపించుకునే అవకాశాన్ని కలిగి వమపోకని దేవులపల్లి.

అలాంటి కవిశ్రేష్ఠుని సత్కరించడం అవసరకర్తవ్యం. అని భావించారు కొందరు పెద్దలు. అందుకే వక సంఘంగా ఏర్పడి మే 11 వ తేదీ చెన్నపురిలోని వాణిమహల్లో కృష్ణశాస్త్రిగారి సన్మానాన్ని ఏర్పాటుచేశారు. పూర్ణకుంభ స్వాగతంతో కృష్ణశాస్త్రిగార్ని వారి సతీమణిని సన్మాన స్థలానికి తీసుకొచ్చారు రాజా పి. వి. రమణయ్యగారు సుస్వాగతం పలికారు.

ఈ సన్మాన సభకు డా. బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జంగంవెంగళరావుగారు గ్రంథావిష్కరణకు గాను, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి ఎం. వి. కృష్ణారావుగారు సంచిక ఆవిష్కరణకుగాను, ఆంధ్రనుంచి వేంచేశారు. కేంద్ర ప్రభుత్వ హోంశాఖమంత్రి కె. బ్రహ్మానందరెడ్డి గారు ప్రారంభోత్సవానికి రాలేని కారణంగా తమ సంతోష సందేశాన్ని పంపించారు. అద్దానిని గోపాలరెడ్డి గారు చదివి వినిపించారు. అధ్యక్షులైన గోపాలరెడ్డిగారు కృష్ణశాస్త్రిగార్ని గూర్చి ప్రసంగిస్తూ ఇలా అన్నారు. "పాత, కొత్తల కవితా సమ్మేళనమే కృష్ణశాస్త్రి రచనలు. సమాజంలో జరుగుతున్న సంపూర్ణతలను తన రచనలనే భాండారంలో పొందు పరచుకుని, ఆ పోలాహలాన్ని అంతటినీ తన కంటంలో ఇముడ్చుకున్నారా అన్నట్టు మూగపోయింది వారి కంటం. కంటం మూగ పోయిందే గానీ, వారి కలం మూగపోలేదు. రసపుష్టిని పుష్కలం చేయగల కవితాధారలు వెలువడుతునే వున్నాయి వారి కలం నుండీ. వారికా ఇలాగే రచనలు సాగించాలని, అందుకు తగిన శక్తిని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని వేడుకుంటున్నాను."

వెంగళరావుగారు తమ ప్రసంగంలో ఇలా వుద్ఘాటించారు. "మద్రాస్‌లో వున్న ఆంధ్రులను మేము ప్రవాసాంధ్రులుగా ఏ నాడూ అనుకోలేదు. రాజకీయంగా వారు వేరే అయినా సాంస్కృతికంగా మనందరం ఒక్కటే అన్నదే నా భావన. ఎందరో మహానుభావులున్న ఈ స్థలంలో కృష్ణశాస్త్రిగారి స్వర్ణోత్సవసందర్భంగా పాలుపంచుకొనే అవకాశం కలిగినందుకు నాకెంతో ఆనందంగా వుంది. శాస్త్రిగారు మనమధ్య ఇంకా పది కాలాలపాటు నిలిచి తమ రచనా ప్రయోజనాన్ని మనకు చవి చూపించాలని ఆ ఏడుకొండలవాని ప్రార్థిస్తున్నాను" మండలి వెంకటకృష్ణారావుగారు ఇలా నుడివారు. "కృష్ణశాస్త్రిగారి 6 పుస్తకాలను హైస్కూళ్ళలో విద్యాలయాల్లో, గ్రంథాలయాల్లో ప్రవేశ పెట్టడానికి పుత్తర్వు జారీ చేశాము. కృష్ణపక్షంలో ఆరంభమైన కృష్ణశాస్త్రిగారి ప్రవాహం శుక్లపక్షం వరకు కొనసాగాలని ,వారి శిష్యులమని, ఆప్తులమని చెప్పుకునే వాళ్ళు నడుం కట్టి, అముద్రితమైన వారి రచనలను ముద్రితమయ్యేట్టు కృషి చేస్తే ఎంతో బాగుంటుంది.

ఆ పై జస్టిస్ టి. రామప్రసాదరావుగారి నిర్వహణాలో శాస్త్రిగారి దంపతులకు దివ్యంగా జరిగింది సన్మానం. ఎందరో అభిమానులు, ఆప్తులు వారిరువురిని పుష్పమాలాంకృతులు చేశారు. సన్మాన సంఘం తరపున జగ్గయ్యగారు సన్మాన పత్రాన్ని పఠించి శాస్త్రిగారికి సమర్పించారు. శాస్త్రిగారు ముద్రితమైన తన అరు పుస్తకాలను బెజవాడ గోపాలరెడ్డి, బి. ఎస్. రెడ్డి, పి. వి. రాజమన్నార్, జానకి రామన్, అమృతవల్లి సుందరం, మున్నగు వ్యక్తులకు అంకితం చేశారు. దేవులపల్లిగారికి తరపున భుజంగరాయశర్మగారు అందరు వారి హృదయ పూర్వక కృతజ్ఞతాంజలులు సమర్పించారు. ఎందరో రచయితలు, తమ తమ రచనలను శాస్త్రిగారికి అంకితంచేసారు దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, ఎం. ఎస్. రెడ్డి, పూటుకూరి లక్ష్మీకాంతమ్మ ప్రభృతులు శాస్త్రిగార్ని శ్లాఘించారు ఆ రోజు సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

'ఏ పాపం ఎరుగను'

ఏకవ్యక్తి కమీషన్ ముందు తమిళనాడుమంత్రిఅఫిడవిట్

మద్రాసు, మే 18 : తమిళనాడు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ పి. యస్. పణ్ణగం, తన పై ఆరోపణలు విచారణకు నియుక్తమైన ఏకవ్యక్తి కమీషన్‌కు నేడు తమ అఫిడవిట్‌ను సమర్పించారు. 1971లో బియ్యం అక్రమ రవాణావిషయములో ఏ పాపమూ ఎరుగను, లని ఆయన అఫిడవిట్‌లో తెలియజేశారు.

తమపై అన్యాయంగా ఆరోపణలుచేసిన వారిపై సరుపుపుయందాపేసే పాక్కున అట్టే పెట్టకుంటున్నట్లు కూడా ఆయన అన్నారు.

చిత్ర సమీక్ష

జీవన జ్యోతి

ఒక మంచి చిత్రం చూస్తున్నప్పుడు సాధారణంగా ప్రేక్షకులు ఆ చిత్రం కథలో లీనమయిపోతారు. డి.వి.ఎస్. ప్రొడక్షన్స్‌వారి రంగుల చిత్రం "జీవనజ్యోతి"ని చూస్తున్న ప్రేక్షకులకు సరిగ్గా యిలాంటి అనుభూతే కలుగుతుంది.

వానూ ఆనే యువకుడు ఇందాల కోవ సీమలోని ఒక కొబ్బరితోటలో నన్నజాజులనీన్నీ శ్రీలక్ష్మిని చూసి వరించి వివాహం చేసుకుంటాడు. వానుకు, అతని కుటుంబానికి జ్యోతి అయి మెలగిన శ్రీలక్ష్మి జీవితంలో పెద్ద విషాద సంఘటన జరుగుతుంది. దానితో ఆమె మతి చలిస్తుంది. ఆ విషాద సంఘటన ఛాయలను శ్రీలక్ష్మి మనస్సునుంచి దూరం చేసి ఆమెను తిరిగి మామూలు మనిషిని ఎవరు, ఎలా చేయగలిగారు? అన్న ప్రశ్న చిత్రంలో చివరకు సన్నివేశంలో సమాధానమిచ్చారు.

కోనసీమవదుచుగా,తల్లిగానితల్లిగా వాణిశ్రీ తననటనతో ప్రేక్షకుల హృదయాలను దోచుకొంటుంది. వానుగా శోభన్‌బాబు తననటనతో మరోమెట్టు అధిగమించారు. సత్యనారాయణ, శుభ,నిర్మల,రామలింగయ్య,ముక్కామల, రమాప్రభ, ప్రభృతులు తమ నటనతో నిజ జీవితంలోని వ్యక్తులను గుర్తుకు తెస్తారు. జేబీ వరలక్ష్మి ముద్దుగా ఉన్నది. రాజబాబు మంచి హాస్యం అందించాడు.

చిత్రం ప్రథమార్థం ముగిసిన కొద్దిసేపటివరకు ప్రేక్షకులు మనసార నవ్వుతారు. ఆ తర్వాత జరిగిన ఒక సంఘటన అందరి హృదయాలను కలుక్కుమనిపిస్తుంది. అక్కడినుంచి ఉస్ . . .యిలాంటి అనుభూతిని కలుగజేసిన దర్శకుడు విశ్వనాథ్ ప్రతిభను ప్రతి ఒక్కరూ మెచ్చుకొంటారు. ఇక వ్రాసిన రామలక్ష్మిని గుర్తుకుతెచ్చుకుంటారు. మహాదేవన్ కూర్చిన ప్రతి పాట చాలా లోతులపాటు ప్రేక్షకుల నోట వినపడుతుంది. నారాయణరెడ్డి కవితకూడా ఇందుకు కారణం అని చెప్పవచ్చు. కోనసీమ సౌందర్యాన్ని జి. కె. రాము బాగా చిత్రీకరించారు.

ఆంధ్రలో విజయవారి ద్వారా విడుదలయిన "జీవన జ్యోతి" మంచి పాటలు, మంచి నటన, ఉన్నతమయిన సాంకేతిక విలువలతో అన్ని వర్గాల ప్రేక్షకులను ముఖ్యంగా మహిళలను ఆకర్షిస్తుంది.

— వెంకట్రావ్.

బాలకాండం

యామిజాల పద్మనాభస్వామి

26 వ సర్గ

ఛోద్యరజనీం రామ!
వసామి శుభ దర్శన ! 33
త్వత్ప్రభాతే గమిష్యామి
స్వదాశ్రమపదం మమ

రామా! శుభగుణాభిరామా! ఈ రాత్రి నిశింతగా యిక్కడ గడిపి రేపు ఉ

మెట్రిక్ పరీక్ష రద్దు చేయవద్దు

తెలంగాణా విద్యార్థులవినతి

హైదరాబాదు, మే 18: ఉస్మానియా మెట్రిక్యులేషన్ పరీక్ష రద్దు చేయవద్దని విశ్వవిద్యాలయఉపాధ్యక్షులు శ్రీపి. జనార్దన రెడ్డికి తెలంగాణా విద్యార్థిసంఘం ప్రతినిధులు నేడు విజ్ఞప్తి చేశారు.

మెట్రిక్యులేషన్ పరీక్షను రద్దు చేయాలన్న ప్రతిపాదనవల్ల, తెలంగాణా ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని వారు ఒక మహజరులో పేర్కొన్నారు. మిగిలిన రెండు ప్రాంతాలలోకన్నా తెలంగాణాలో చదువుకున్నవారు తక్కువ వున్నందువల్ల, ఈ పరీక్షని రద్దు చేయడం న్యాయంకాదని వారు అభ్యర్థించారు.

గవర్నర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 18: సెక్రెటేరియట్ కిష్కిగాడ్, భూమయ్యకు విధింపబడిన మరణశిక్షను మార్చవ సిందిగా కోరుతూ ప్రజాస్వామ్య హక్కుల రక్షణ సంస్థ వారు గవర్నర్‌కు ఒక టెలిగ్రామ్ పంపించారు.

రాజ్యాంగంలో 161 వ అధికరణము, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 433 సెక్షన్ క్రింద యీ తీరవాన్పు సమర్పించుకోవడం జరిగింది.

మరణశిక్ష పడిన యిద్దరు సెక్రెటేరియట్ కిష్కిగాడ్ కు కిష్కిగాడ్ అనే పేరు గల వారు కోరుతూ సాయిలిస్సు నాయుకడు శ్రీ జి. నర్సింగరావు రెడ్డి రాష్ట్రపతికి ఒక టెలిగ్రామ్ పంపారు. స్వేచ్ఛభాత్‌లో మానవ మృత్యువు ఎవరినైనా ఊరితీయడంగాని, చంపడంగాని జరుగరాదని ఆయన టెలిగ్రాంలో పేర్కొన్నారు.

రైళ్ల రాకపోకలు

హైదరాబాదు

	పోక	రాక
విజయవాడ పాసింజర్	6 25	22.05
పుర్లి వైజాగ్ పాసింజరు	7 10	18.45
లాయచూర్ పాసింజర్	8 00	8.45
నాగపూర్ పాసింజర్	10 00	17.05
మద్రాసు ఎక్స్‌ప్రెస్	16 15	8.25
గోదావరి ఎక్స్‌ప్రెస్	18 10	9.20
పూనా పాసింజర్	18 50	19.50
విజయవాడ పాసింజర్	19 10	10.15
న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్	20 15	6.55
జంటే ఎక్స్‌ప్రెస్	21 20	5.17
పుర్లి వైజాగ్ పాసింజరు	23 00	11.40

సికింద్రాబాదు

బ్రాడ్‌గేజి	పోక	రాక
కృష్ణా ఎక్స్‌ప్రెస్	6 50	19.30
లాయచూర్ పాసింజర్	7 15	9.50
విజయవాడ పాసింజర్	7 25	20.25
నాగపూర్ పాసింజర్	11 25	15.40
గోల్కొండ ఎక్స్	14 05	12.50
మద్రాసు ఎక్స్‌ప్రెస్	17 00	7.30
పూనా పాసింజర్	17 35	21.30
గోదావరి ఎక్స్‌ప్రెస్	18 45	8.45
విజయవాడ పాసింజరు	20 15	9.15
జంటే ఎక్స్‌ప్రెస్	20 40	6.05
న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్	21 05	5.45
పుర్లి వైజాగ్ పా	22 00	12.45

మీటరుగేజి	పోక	రాక
ద్రోణాచలం పాసింజర్	6 10	20.20
మన్మాడ్ పాసింజర్	6 20	21.25
మహబూబ్‌నగర్ పా	8 55	18.10
నిజామాబాదు పాసిం	10 50	15.00
భాంద్రా పాసింజరు	15 50	11.25
కర్నూలుటవున్ పా	16 00	10.20
మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	19 15	10.10
మన్మాడ్ పాసింజరు	22 40	4.15
బెంగుళూరు ఎక్స్	22 10	5.20

కాచిగూడ

మీటరుగేజి	పోక	రాక
మన్మాడ్ పాసింజర్	5 40	22.10
ద్రోణాచలం పాసింజర్	6 29	19.42
మహబూబ్‌నగర్ పాసింజరు	9 23	17.38
భాంద్రా పాసింజరు	15 10	12.05
కర్నూలు టవున్ పాసింజరు	16 33	9.45
మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	18 35	10.50
మన్మాడ్ పాసింజరు	20 55	4.55
బెంగుళూరు ఎక్స్	22 38	4.40

గుజరాత్ అభివృద్ధి: కాంగ్రెస్ ఎన్నికలప్రణాళిక

అహమదాబాదు, మే 18: గుజరాత్ అభివృద్ధి శీఘ్రంగాను, సమగ్రంగాను జరిగేందుకు తమకు వోటు చేయవలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా విద్యార్థుల చేత ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ ప్రజలను కోరింది.

స్థిరమైన ప్రభుత్వమో అస్థిరత్వమో, లంచగొండి సాధువాది ప్రజాస్వామ్యమో లేక ప్రజాస్వామ్య వ్యతిరేక అధికారదర్పంలో కూడిన పరిపాలనో ప్రజలు నిర్ణయించాల్సిన సమయం వచ్చిందని ఆ ప్రణాళిక సూచించింది. దీనిని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మాధవసిన్హ్ సోలంకి నేడు పత్రికలకు విడుదల చేశారు. అప్పుడు కేంద్ర నౌకా రవాణా శాఖ సహాయమంత్రి శ్రీ హెచ్. ఎం. త్రివేది అప్పుడు అక్కడే ఉన్నారు.

దేశంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని ప్రతిపక్షాలు తమ సంకుచిత పార్టీ ప్రయోజనాలకు వినియోగించుకో చూస్తున్నాయని ఈ ప్రణాళిక నిందించింది.

కాంగ్రెస్‌ను అధికారంనుంచి తొలగించి, దేశాన్ని బలహీనపరచేందుకు ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అన్ని అదర్శాలను పంటగలిసి కేవలం అవకాశవాదంతో ప్రతిపక్షాలన్నీ ఏకమైనాయని అందులో పేర్కొనబడింది.

ధరల పెరుగుదలను, విదేశీ వస్తువుల దొంగరవాణాను, గుప్త ధనాన్ని అదుపుచేసి దేశ ఆర్థిక స్థితిని మెరుగుపరచేందుకు శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వానికి ప్రజలు ఎల్లప్పుడు మద్దతు నిస్తున్నారని అందులో వివరించింది. 1971 పార్లమెంటరీ ఎన్నికలు, 1972 లో రాష్ట్ర శాసనసభ ఎన్నిక అనంతరం గుజరాతులో ఎన్నో సంఘటనలు జరిగాయి. ఇప్పుడు ప్రజల మెలుకన్న స్వలాభాపేక్ష గలవారు కాంగ్రెస్ నుంచి తొలగిపోయారు. ఈ పార్టీ విధానాలు, కార్యక్రమాల సామంజస్యాన్ని, ఇతర సిద్ధాంత వ్యతిరేక దృక్పథాన్ని ప్రజలు ఇప్పుడు బాగా గుర్తించారు. తన వాగ్దానాలను భద్రతంగా అమలు జరిపారని పట్టుదలతో కాంగ్రెస్ కృషి చేస్తోంది. ఆ ప్రణాళిక తెలియచేసింది.

నేనేవి ఎండలను కనివినిఎరుగని దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్నది. కనుక భర్కుడ ఎన్నికలు పర్యాలపక్ష తరాత జరపాలని కేంద్రం భావించింది. అయితే వెంటనే ఎన్నికల జరగాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ఈ సవాలును కాంగ్రెస్ ఎదుర్కొనగలదని అందులో తెలియచేయడమైంది.

ఎన్నికలలో పోటీకి అభ్యర్థిత్వ పత్రాలు దాఖలు చేసుకున్నవారిలో కొందరు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకోగా ఇప్పుడు శాసనసభలోని 182 స్థానాలకు 852 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

182 స్థానాలకు 852 మంది పోటీ

పార్టీలవారిగా అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి: కాంగ్రెస్—182, పాత కాంగ్రెస్ 103, కిసాన్ మజ్దూర్ లోక్ పక్ష—126, జనసంఘం—40, భారతీయ లోక్‌దల్—11, జాతీయ కార్మిక పక్షం—6, కమ్యూనిస్టు పార్టీ—3, పోషకిస్టు పార్టీ—3, ఇండిపెండెంటు 372.

కిసాన్ మజ్దూర్ లోకపక్ష 10 మంది ఇండిపెండెంట్లను బలపరుస్తోంది.

నాలుగు నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీ జరుగుతోంది,

పాత కాంగ్రెసు, జనసంఘం, భారతీయ లోక్‌దల్, పోషకిస్టుపార్టీ, జాతీయ కార్మిక పక్షం, కొందరు ఇండిపెండెంట్లు కలిసి జనతాప్రభంగా నిర్మిస్తారు. ఈ ఫ్రంటు తరపున 180 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సంఘం

కర్నూలు, మే 18: వెంకటరమణ సిఫార్సులను వెంటనే ప్రకటించాలని ఆంధ్ర ఉద్యోగులంతా గట్టిగా కోరుతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ టి. ఎం. రసూల్ ఖాన్ విలేకరులతో చెప్పారు.

శ్రీ రసూల్ నిల్వపాంతాల్లో పర్యటించి ఉద్యోగుల స్థితిగతులను తెలుసుకుంటున్నారు. వేతన సంఘం సిఫార్సులను అంగీకరించడానికి ప్రభుత్వం ఆరు మాసాల గడువు పెట్టింది. ఇప్పుడు ఏడో ఆరు మాసాలు పట్టేలా వుందని ఆయన అన్నారు.

జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయిన కారణంగా ఉద్యోగులు చాలా కష్టపడుతున్నారు. పరిస్థితి గమనించి అయినా జీతాల స్కేళ్లను వెంటనే ప్రకటించి పర్యాటకులు చేయాలి. ఈ విషయంపై ప్రభుత్వం సత్వర చర్యలు గైకొనకపోతే ఉద్యోగులను పూనుకోవలసి వస్తుందని ఆయన ఒక హెచ్చరిక చేశారు.

జాతీయ స్థాయిన త్వరలో విప్లవ కమ్యూనిస్టు పార్టీ

కోజిక్కోడ్, మే 17: వివిధ రాష్ట్రాలలోని విప్లవ కమ్యూనిస్టు సంఘాలను ఏకం చేస్తూ ఒక అఖిలభారత సంస్థ ఒకటి రెండు మాసాల్లో ఏర్పడగలదని విప్లవ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నేడ తెలిపారు.

ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఇందు గురించిన చర్చలు సాగుతున్నవని, సంస్థా నిర్మాణ సంబంధమైన కొన్ని చర్యలు ఈవరకే తీసుకోబడినవని ఆయన చెప్పారు.

దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర "భారతీయులచేత జరిగిన సమ్మిళితపోరాట చరిత్ర" అని, కొత్త సంస్థ ఆ పోరాటాన్ని మళ్లీ చెయ్యగలదని, ఆయన తెలిపారు.

రానున్న ఎన్నికలలో విప్లవ కమ్యూనిస్టులు వైఖరి ఏమిటని అడ్గగా, ఎన్నికలు చాలా అవసరత భూమిక పోషిస్తాయని వాటిలో పాల్గొనని ప్రయోజనం లేదని ఆయన బదులిచ్చారు. సరయిన సమయంలోనే ఎన్నికలను తమ పార్టీ మదింపు చేస్తుందని ఆయన చెప్పారు.

"వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్"ను
నేడే ప్రవేశపెడుతున్నాం....

ఒకే సమయంలో రెండు గమ్యస్థానాలకు వెళ్ళే రైలు! తిరుపతికి ఏడు కొండలతో, బెంగుళూరుకు కొమ్మిది కొండలతో
"వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్" చాకపోకలు
నేడే ప్రారంభిస్తున్నాం.....
ఈ రైలులో ప్రయాణంచేసి చూడండి
దీని ప్రత్యేకతలేమిటో మీరే తెలుసుకుంటారు.
• "వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్" మిమ్మల్ని నేరుగా తిరుపతికి చేర్చుతుంది.
• రాయలసీమను నేరుగా అంటనగరాలతో కలుపుతుంది
• బెంగుళూరుకు అత్యధిక వేగంతో వెళ్ళే డీజిల్ రైళ్ళ కంటె రెండు గంటలు ముందుగా చేర్చుతుంది
• కర్నూలుకు కూడా పగటిపూట సుఖంగా త్వరితంగా తీసుకువెడుతుంది.
• అంతేకాదు, మీ ప్రయాణం, శుభ్రంగా, సుఖంగా సాగడానికి డీజిల్‌తో నడుస్తుంది.

దక్షిణ మధ్య రైల్వేకు మీకు బాగా సేవ చేయడ మెలాగో చక్కగా తెలుసు

INDIAN RAILWAYS
దక్షిణ మధ్య రైల్వే

Ki on SCR-3

ప్రపంచ విపణిలో భారత్ బంగ్లాదేశ్ పోటీ

న్యూఢిల్లీ, మే 18: బాంగ్లాదేశ్, 'తకా' విలువను 58 శాతం తగ్గించటంతో భారత దేశం, అంతర్జాతీయ విపణులలో జనుము వస్తువులలో బాంగ్లాదేశ్‌నుంచి గట్టిపోటీని ఎదుర్కొనవలసి వస్తుందని వ్యాపారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

భారత జనుము వస్తువులకు విదేశాలలో గిరాకీ తగ్గిన కారణంగా 'కారసెల్ బాయింగ్'ను భారత ప్రభుత్వం, యీ నెలారంభంలో ఎగుమతి సుంకాన్ని ఎత్తివేసింది. తకా విలువను బాగా తగ్గించటంవల్ల జనుము ఎగుమతులను పెంపుచేసుకోటానికి బాంగ్లాదేశ్‌కు యిప్పుడు మంచి అవకాశం ఏర్పడ్డది.

1975 జనవరి 1 నుంచి భారత్, బాంగ్లాదేశ్‌లు, స్వేచ్ఛగా విదేశీమారకంలో వ్యాపారం సాగించుకోటానికి ఒప్పందం కుదుర్చుకొని వున్నాయి.

వెనుకటి కంట్రాక్టులు తీరిపోయిన తరువాత సరుకులకు ప్రత్యేక ధరలు ఏవీ నిర్ణయింపబడలేదు— పూర్వం కంటె ఇప్పుడు పోటుకు బాంగ్లాదేశ్ సరుకులు ఎంతవరకు అధికంగా అభిస్తాయో ఆ మేరకు భారత దేశం దిగుమతి చేసుకునే సరుకుల మొత్తం విలువ తగ్గిపోతుంది.

'తకా' విలువ తగ్గినందువల్ల బాంగ్లాదేశ్‌కు భారత్ ఎగుమతులు దెబ్బ తినగూడదు. ఎందుచేతనంటే బొగ్గు, సిమెంటు, సాగకు, ముడిపత్తి, జవుళి మొదలైన నిత్యావసర వస్తువులను భారతదేశం, బాంగ్లాదేశ్‌కు ఎగుమతి చేస్తున్నది.

ఇది యిలా వుండగా తకా విలువ తగ్గించబడింటన్న వార్తను ఫరస్కరించుకొని కలకత్తా విపణులలో జనుము వస్తువుల ధరలు బాగా ఎగుడుదిగుడుగా వుంటున్నాయి.

న్యూఢిల్లీ, మే 18: సోవియట్ విదేశ వ్యాపారశాఖ ఉపమంత్రి శ్రీ ఐ. టి. గ్రిషిన్ నాయకత్వంలో ఒక వ్యాపార ప్రతినిధి బృందం, యీ 24 న యిక్కడికి వస్తున్నట్లు వాణిజ్యశాఖ ప్రకటనవలన తెలియవచ్చింది.

పెళ్ళివారిబళ్ళకు ప్రమాదం: 7గురు దుర్మరణం

గయ, బీహార్, మే 17: పెళ్ళివారినితీసుకు పోతున్న బండ్లు ప్రమాదానికి గురై ప్రాణనష్టం జరిగిన సంఘటనలు నిన్న ఒకటిఖాన ఒకటి సంభవించాయి.

నిన్న జరిగిన ప్రమాదంలో నలుగురు మరణించారు. డజనుమంది గాయపడ్డారు. అయితే పెళ్ళికొడుకు మాత్రం మృత్యువు నుంచి విచిత్రంగా తప్పించుకున్నాడు.

ఇక్కడికి సమీపంలోని టెహాలవు రైల్వే స్టేషను వద్ద మొదటి ప్రమాదం జరిగింది.

ట్రాక్టరులో 60 మంది పెళ్ళికిపోతున్నారు. పెళ్ళికొడుకు డ్రైవరు పక్కనే కూచున్నాడు. రైలుకీఅందుకోవాలన్న పాడావిడిలో వారు పోతూ వుండగా రోడ్డుపక్కన పచ్చిక మేస్తున్న పశువులు రోడ్డుకడ్డంగా పరిగెత్తాయి. దానితో డ్రైవరుకంగారుపడి అటూ ఇటూ తప్పడం వల్ల బండితిరగబడి పోయింది. ప్రమాదంలో పెళ్ళికొడుకు అప్పయ్య కూడా మరణించాడు.

రెండవ ప్రమాదం ఘాత సాయంత్రం బెంగుళూరుకు 160 కిలో మీటర్లదూరంలో జరిగింది. పోపెల్లి బృందం బస్సులో నిద్రదుర్గకు పోతూవుండగా ఆ బస్సు తిరగబడి పోయింది. ఎందువల్ల బస్సు తిరగబడిందో ఇంకా తెలియలేదు. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించారు. 70 మందిగాయపడ్డారు.

ఏడుకొండల స్వామికి పాదరక్షల ఆదాయం

తిరుపతి, మే 18: తిరుపతి—తిరుమల దేవస్థానం వారు యాత్రికుల పాదరక్షలు భద్రపరిచే కేంద్రాలు ప్రారంభించడం ద్వారా రు. 24 వేలు శుద్ధ యేడాది సంపాదించనున్నారు. ఇంతకుముందు పిటిని దేవస్థానంవారు ఉచితంగానే నడిపేవారు.

ఇప్పుడు ఒకటి తిరుమల వేంకటేశ్వర దేవాలయం ముందు, రెండవది కల్యాణకట్ట దగ్గర ఏర్పాటు చేస్తారు. ఈ రెండు పాదరక్షలు భద్రపరిచే కేంద్రాలను, జత పాదరక్షలకు 10 పైసలకు మించి వసూలు చేయరాదని షరతు విధించి వేలం వేశారు. ఇలా పాదరక్షలు భద్రపరిచే కేంద్రాలు వేలం వేసి ఇంత పెద్దమొత్తం సంపాదించిన దేవస్థానం దేశంలో ఇదే మొదటిది.

ఆజంజాహి మిల్లు కార్మికుల సమస్యలు: మంత్రికి విజ్ఞప్తి

వరంగల్లు, మే 18 స్థానిక ఆజం జాహి మిల్లులో కార్మికుల దయనీయ పరిస్థితిని పారిశ్రామిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి దృష్టికి తీసుకు వస్తూ వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. రంగయ్య ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఆజంజాహి మిల్లులో పని చేస్తున్న కార్మికులంతా చాలా పేదవారు. వెనుకబడిన తరగతులకు చెందినవారు. గృహవసతి లేక మిల్లు కాలనీలో నివసిస్తున్నారు. ఉద్యోగం విరమించిన తక్షణం ఈ క్వార్టర్సును ఖాళీ చేసెయ్యాలి. రిటయిర్ అయిన తర్వాత అల్లు కట్టుకునే స్థోమతు ఈ కార్మికులకు వుండదు. ఇక్కడి ప్రభుత్వం పోరంబోకు భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని జిల్లా కలెక్టరుకు, సాంఘిక సంక్షేమ అధికారులు విన్నవించుకున్నారు. వారు సహకరిస్తామన్నారు. కాని, చాలా ఆలస్యం అవుతున్నది. ఆదాయపు సర్టిఫికేట్లను తీసుకురమన్నారు. ఇక్కడి అధికారులు ఆ సర్టిఫికేట్లను ఇవ్వడానికి జాప్యం చేస్తున్నారు.

ఇక్కడ విద్యార్థులు విద్యపూర్తి తీసుకున్న తర్వాత ఉద్యోగాల కోసం వెంటనే ఎంప్లాయిమెంట్ ఎక్ చేంజిలో తమ పేర్లు రిజిష్టరు చేసుకుంటున్నారు. కాని, ఉద్యోగాలకు పిలుపు మాత్రం రావడంలేదు.

ఈ పై విషయాలను వివరిస్తూ—వరంగల్లులో వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని శ్రీ రంగయ్య విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

చేనేత రిబేటు: కోటయ్య విజ్ఞప్తి

హైదరాబాదు, మే 18: చేనేత పారిశ్రామికుల సహకార సంఘాలకు రిబేటు క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వ వలసిన బకాయిలను వెంటనే చెల్లించమని రాష్ట్ర కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ్ కోటయ్య ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కోరారు.

ఖమ్మంజిల్లాలో కాపీరాయుళ్లు

ఖమ్మం, మే 18: ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా హఠాత్తుగా తనిఖీ చేసే దళం నిన్న వివిధ ప్రాంతాల్లో దాడులు జరిపి 64 కేసులను పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ అబ్దుల్ ఖాదిర్ ఇస్తున్న సమాచారం ప్రకారం ఈ దాడుల్లో—కొత్తగూడెంలో 7, ఖమ్మంలో 49 మధిరలో 6, సత్తుపల్లిలో 2 కేసులు పట్టుకున్నారు.



Get to know
a thoroughbred...
go for
RED KNIGHT®

"Red Knight" Malt Whisky.
The odds-on-favourite with whisky lovers. A genuine winner that scores high on smoothness.
"Red Knight" Whisky from the House of Khodays.
The thoroughbred whisky with impeccable taste.
Ask for it by name.

Manufactured by:
KHODAY DISTILLERIES PVT. LTD.
Bangalore

(A quality product from
The House of
Khodays
Estd: 1894

Fccib.KDP.2479

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna, Phones: 36992, 35867.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

రైళ్లలో సాయుధ మహిళా రక్షకదళాల ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 18: రైలు బళ్లలో దొంగలు పెరుగుతున్న దృష్ట్యా దూరప్రయాణపు రైలు బళ్లలో సాయుధ స్త్రీ రక్షక దళాన్ని ఏర్పాటు చేసి పోలీసులకు తోడ్పడేందుకు వీలు కలిగించాలని భారతరైల్వేలు నిశ్చయించాయి.

ప్రారంభంలో ఈ స్త్రీ సాయుధదళాలను పోలీసులు ఎక్కువగా జరిగే ఉత్తర, తూర్పు రైల్వే ప్రాంతాలలో వినియోగిస్తారు.

ఈలోగా ఉత్తర రైల్వే లో గతరాత్రి సింజరు బళ్లలో జరిగిన రెండు దోపిడీ దాడి గురించిన సమాచారం తెలియవచ్చింది.

బారిల్లీ—అలహాబాదు సాసంజరు బండిలో ముగ్గురు ప్రయాణికులనుండి పిస్తోళ్ళు, బాకులు ఛరించి దొంగలు బందిపోట్లు రు. 6 వేలు విలువగల దుస్తులు, నగలు, లోక్కం దోచుకున్నారు. పోలీసులు దోపిడి జరిగిన తొలిరోజు నెల్లి ఇద్దరు బందిపోట్లను అరెస్టు చేసి దోచుకున్న సొమ్ము వశపరచుకున్నారు.

అలాగే ఢిల్లీలో మింటో బ్రిడ్జి స్టేషను వద్ద ఆర్డ్నెన్సు మిలులు ఆడవారి పెట్టెలో ప్రయాణికులనుండి రు. 15 వేలు విలువగల నగలు, నగదు, గడియారాలు బందిపోట్లు దోచుకున్నారు. వీరి ఆచూకీ తెలియచేసే వారికి రు. 2వేలు బహుమతి ఇవ్వగలమని రైల్వే అధికారులు ప్రకటించారు.

బుధవారం రాత్రి ఫరూకాబాద్—హరిసింగ్‌పురా (గోవా) లమధ్య ఒక పెళ్లివారి బృందం బందిపోట్ల దోపిడికి గురైంది. బందిపోట్లు ఆబృందంలో ఒకరిని పొడిచి చంపారు. అప్పుడు జరిగిన ఘర్షణలో మరి బందిపోటును కొట్టి చంపారు.

ఒరిస్సా ప్రభుత్వం దరఖాస్తు హైకోర్టు తిరస్కృతి

కటక్, మే 17 : ఒరిస్సా ధాన్యసేకరణ (లెవీ) ఉత్తరువు చెల్లదని సవాలుచేయగా హైకోర్టు యిచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోటానికి అనుమతి కోసం రాష్ట్రప్రభుత్వం దాఖలు చేసిన దరఖాస్తును ఒరిస్సా హైకోర్టు తిరస్కరించింది.

న్యాయమూర్తి శ్రీ ఆర్. ఎస్. మిశ్రా, న్యాయమూర్తి శ్రీ బి. కె. రాయ్‌తో కూడ్యి హైకోర్టు డివిజన్ బెంచి యీ దరఖాస్తును విచారించి తిరస్కరించింది.

ఆగ్నేయాసియా దేశాలతో మైత్రి

వియత్నాం కోరిక

పెకింగ్, మే 18 : ఆగ్నేయాసియా దేశాలద్వారాతోనూ మైత్రీ సంబంధాలు పెంపొందించుకోవాలని వియత్నాం ఆశపడుతోందని చైనాలోని ఉత్తరవియత్నాం రాయబారి గుయెన్ ట్రాంగ్‌విన్ అన్నారు.

వియత్నాంకు విముక్తి లభించిన సందర్భంగా ఏర్పాటు చేయబడిన విందులో ఆయన ప్రసంగించారు.

ఆగ్నేయాసియా దేశాలతో మైత్రి సంబంధాలు పెంపొందించుకోవాలన్న ఆకాంక్షను అధికారికంగా వియత్నాం బయటపెట్టడం ఇదే ప్రథమమని వియత్నాం వర్గాలు అంటున్నాయి.

దీనినిబట్టి దక్షిణవియత్నాం విముక్తికి అనుకూలంగా కొత్తగా దౌత్యవిధానం రూపొందుతున్నదని తెలుస్తోందని పరిశీలకులు అంటున్నారు.

పొలం తగాదాలో ముగ్గురి మృతి

కొయంబత్తూరు, మే 17: అవ్వతమ్ముల కుటుంబాలమధ్య భూమి తగాదా కారణంగా నలుగురు మరణం అక్కడికి సమీపంలోని తొండ్రూరు గ్రామంలో సంభవించింది, చనిపోయినవారిలో ఇద్దరు మహిళలు, ఈ గలాటాలో కర్రలు, రోకళ్ళు వినియోగించుకొన్నారు. ఒక కుటుంబంలో తండ్రి—కొడుకులు, మరొక కుటుంబంలోని మరొక అమ ఈ తగాదాలో అక్కడికక్కడే మరణించారు. దీనిని గురించి పోలీసు దర్యాప్తు సాగుతున్నది

దొంగ సరుకుల రవాణా తగ్గుదల: మంత్రి వివరణ

బొంబాయి, మే 18: విదేశాలనుంచి భారత దేశానికి వివిధ రకాల సరుకుల దొంగరవాణా గత కొన్ని మాసాలలో బాగా తగ్గిపోయిందని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ పి.కె. ముఖర్జీ నేడిక్కడ విలేకరుల సమావేశంలో చెప్పారు.

పశ్చిమాసియా, ఆగ్నేయాసియా దేశాలలో కట్టిన డబ్బు అధికారికమైన బ్యాంకుల ద్వారా మన దేశానికి రావడం చాలా పెరిగిందని, దొంగ రవాణా తగ్గిందనడానికి యిదే నిదర్శనమని, హాంగ్‌కాంగ్, దుబాయ్‌వంటి చోట్ల విదేశీ వస్త్రాలు, చేతి గడియారాలు, ఎలెక్ట్రానిక్ వస్తువుల ధరలు బాగా పడిపోయినట్లు కూడా వార్తలందాయని, అక్కడ స్మగ్లర్లకు పరపతి యివ్వడానికి బ్యాంకులు వారు నిరాకరిస్తున్నారని ఆయన చెప్పారు.

1974 డిసెంబరునాటికి 527 మంది స్మగ్లర్లను అరెస్టు చేయడమైనదని, ఈ ఏడాది మే 1 నాటికి అరెస్టు చేయబడిన వారి సంఖ్య 1056 కి పెరిగిందని, దొంగ రవాణా నిరోధానికి అంతర్జాతీయ విమానాశ్రయాలలోను, కోస్తా ప్రాంతాలలోను సక్రమంగా చర్యలు తీసుకోవడమైనదని శ్రీ ముఖర్జీ చెప్పారు.

1973—74 లో నెలకు 2200 చొప్పున దాడులు జరుపగా 1974—75 లో నెలకు 3 వేల చొప్పున దాడులు జరుపడమైనదని, పన్ను అధికారులు 74 ఏప్రిల్‌నుండి సెప్టెంబరు వరకు 600 దాడులు జరుపగా 1974 సెప్టంబరు నుండి 75 మార్చి వరకు 1400 దాడులు జరిపారని ఆయన చెప్పారు.

విలేకరుల సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శ్రీ సి. టి. వో. పిళ్లై, కస్టమ్స్ కలెక్టరు శ్రీ బి. బి. గుర్జాల్, ఆదాయపు పన్ను కమిషనరు శ్రీ ఎ. వి. కురువిళ్ల కూడా హాజరయ్యారు.

సమగ్ర వైద్యానికి కేంద్ర మండలి ఏర్పాటుకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 17: దేశంలో సమగ్ర వైద్య విద్య, పుల్లిత్సకి సంబంధించిన విషయాలను చూడటానికి సమగ్ర వైద్యశాస్త్రానికి వేరే కేంద్ర మండలిని ఏర్పాటు చేయాలని జాతీయ సమగ్ర వైద్య సంఘం కోరింది.

పదకొండు విశ్వవిద్యాలయాలకు అనుబంధమైన వీటి కళాశాలలు సమగ్రవైద్యంలో కోర్సులను నిర్వహిస్తున్నాయని, దేశంలో సమగ్ర వైద్యంచేసే వైద్యులు 50,000 మంది ఉన్నారని సంఘాధ్యక్షుడు శ్రీ జె.ఎన్. రామన్ తెల్పారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఆయుర్వేదం, యునానీ, సిద్ధ, హోమియోపతి, యోగం, ప్రకృతి వైద్యాలకు వేర్వేరు కేంద్ర మండలులను నెలకొల్పడానికి భారతప్రభుత్వం నిశ్చయించింది. కాని ప్రభుత్వం సమగ్ర వైద్యాన్ని నిర్లక్ష్యం చేసింది. అసలు దేశ ఆరోగ్య సమస్యలకు ఈ వైద్య విధానమే సరియైన పరిష్కారాన్ని చూపగలదు.

సంఘంయొక్క తొమ్మిదవ అఖిల భారత మహాసభ రేపు జరగనున్న సందర్భంలో శ్రీ రామన్ పత్రికా గోష్ఠి నల్లుతూ శుద్ధమైన అల్లోపతి వైద్య విధానం వైద్యుల సరాలను తీర్చలేక పోతున్నదని చెప్పారు. ఈ సభకులకు ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి ప్రారంభోత్సవం చేస్తారు.

టిబెట్‌లో చైనా సైనిక సన్నాహాలు

న్యూఢిల్లీ, మే 18 : చైనావారు టిబెట్‌లో తమ సైనికులను నిర్మించారని, 1960 నాటి భారత చైనా సరిహద్దు సంఘర్షణ తలెత్తినట్లయితే ఆ ప్రాంతంలో తమ సైన్యం దుమ్ము పంపగల సామర్థ్యం చేకూరిందని, వి. పి. ఎస్. వార్తాసంస్థ వెల్లడించింది. అంటేనాడు తమ సైన్యాన్ని వెనుతిరిగి రమ్మని నిర్దేశించి నిర్బంధించినట్లు కూడా యీ సంస్థ ప్రకటించింది.

ఇందులో జీపుద్వారమైన ఒక రస్తా టిబెట్‌లోని కుమదాన్‌నుంచి ప్రస్తుతం పని పంతెన మీదుగా భారత సరిహద్దులో పనులు చేయబడింది.

కారకోరమ్ ఎడారిగుండా నిర్మించబడిన యింకొక రస్తాద్వారా, సింకియాంగ్‌లోని చైనా సైనిక స్థావరాలుంచి భారత సరిహద్దులకు రాకపోకల వార్తాప్రసారాలకు వీలు ఏర్పడ్డది.

ఇక నేపాల్‌లో చైనీయులు, పోఖారా, సుర్‌బిటాంపుల్ 4073 కి.మీ. రహదారి నిర్మాణాన్ని చేపట్టారు.

రిజర్వ్ బ్యాంకు ఉద్యోగాల ఎంపిక

హైదరాబాద్, మే 18 : (ఎ. ఎస్. ఎస్) ఆర్థికం వెనుకబడినవర్గాలవారు, తమ ఉన్నతవిద్యను కొనసాగించుకోలేక పోతున్నారని రిజర్వ్‌బ్యాంకువారు పట్టభద్రులు కానివారిని తృతీయశ్రేణి ఉద్యోగాలను ఎంపికచేయాలని రిజర్వ్‌బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ పి. కృష్ణారెడ్డి ఒకప్రకటనలో పేర్కొన్నారు,

విద్యార్హతల విషయంలో రిజర్వ్‌బ్యాంకు అనుసరిస్తున్న వైఖరివల్ల పట్టభద్రులు కానివారికి, ఈసంస్థలో ప్రవేశం లభించడం లేదని ఆయన విమర్శించారు. గుమస్తాలు, నానెములు నోట్ల ఎగ్జామినర్ ఉద్యోగాలకు పట్టభద్రులు కానివారిని ఎంపిక చేయాలని ఆయన సూచించారు.

మే
23
విడుదల!
ఉదయం ఆటలో
అన్నిబంధాలను మించిన బంధం
అనురాగబంధం!
అనురాగబంధాలను
ఇరువురు కల్పునే
ఈ చిత్రం!
ప్రేక్షకులను
మధురానుభూతిని
కలిగించే
ఉత్తమ కథా చిత్రం!
సుజాత అనురాగాలు
పూర్ణ సినిమా
తీసినవారు K. S. రామిరెడ్డి M. గోపాలకృష్ణారెడ్డి

ఫాసిస్టు శక్తుల నిరోధానికి జాతీయ మహాసభ సూచనలు

న్యూఢిల్లీ, మే 18 : ఆర్. ఎస్. ఎస్. జమాయిత్—ఏ—ఇస్లామీ, ఆనంద్‌మార్గాలను రాజకీయ సంస్థలుగా పరిగణించాలని ఫాసిజం తాలూకు ప్రమాదాలపై కొంత మంది కాంగ్రెసుకు చెందిన పార్లమెంటు సభ్యులు రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ మహాసభ కోరింది.

ఈ సంస్థలు సాంస్కృతిక సంస్థలుగా తమ కార్యకలాపాలను నిర్వహించినంతకాలం రాజకీయపరంగా వాటి నెదుర్కోవడం కష్ట సాధ్యం కాగలదని తెల్పుతూ సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. వాటిని రాజకీయ సంస్థలుగా ప్రకటించిన వెంటనే రాజకీయపరంగా వాటిని ఎదుర్కొని వాటిని నిర్మూలించడం సాధ్యమవుతుందని సభ తెల్పింది.

ఫాసిస్టు శక్తులను నిరోధించడానికి అభ్యుదయ కాంగ్రెసు వాదుల కార్యాచరణబృందాన్ని ఏర్పాటు చేయాలని సభ మరోతీర్మానంలో సూచించింది. ఈ తీర్మానాన్ని శ్రీ శశిభూషన్ ప్రతిపాదించారు.

ప్రజా స్వామిక శక్తులన్నీ రాజకీయ పార్టీలతో తమకు గల అనుబంధాలతో నిమిత్తం లేకుండా ఏకమై ఫాసిజంపై పోరాటం సాగించాలని పిలుపు నిస్తూ సభలో ఒక ప్రకటన ఆమోదింప బడింది.

శ్రీ జయ ప్రకాశ్ నారాయణ నడిపిస్తున్న ఉద్యమం గుత్త పెట్టుబడి దారుల ఉద్యమం అని, ఈ ఉద్యమానికి గుత్తవార్తా పత్రికలు సాయపడుతున్నాయని, భూస్వామ్య శక్తులు మద్దతు నిస్తున్నాయని ప్రకటన పేర్కొన్నది.

ప్రస్తుత సామాజిక, ఆర్థిక స్వరూపం, ఫాసిజం శక్తులు పెరగడానికి, పరిస్థితులను తమ ప్రయోజనాలకు ఉపయోగించుకోడానికి పునాదిగా ఉన్నదని, ఆ స్వరూపాన్ని మార్చాలని ప్రకటన, ప్రజాస్వామిక, సామ్యవాద శక్తులను కోరింది.

ప్రకటనలో కార్యాచరణకు పదకొండు అంశాల కార్యక్రమం పొందు పరచబడింది. వాటిలో ప్రభుత్వ రంగాన్ని విస్తరించడం, పరిశ్రమ, వస్త్ర పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, వార్తా పత్రికలను గుత్త సంస్థల ఆధీనంలోనుండి తప్పించడం, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్ఠంచేయడం మున్నగు నవి ఉన్నాయి.

ఆరోగ్య కార్యక్రమం

హైదరాబాద్, మే 18: స్థానిక యువజన సంఘం వారు కమలాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది సహకారంతో ఈ నెల 15 నుంచి ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహిస్తారు. లయన్స్ క్లబ్‌వారు 200 పిల్లలకు పోలియో మందును ఇస్తారు.

గూడ్సు రైలు ప్రమాదంలో రైల్వే ఉద్యోగి మృతి

బెంగుళూరు, మే 18 : బెంగుళూరు—మైసూరు సెక్షన్‌లో నిన్న సయంసంధ్యా దగ్గర సంభవించిన గూడ్సురైలు ప్రమాదంలో 40 ఏండ్ల రైల్వే ఉద్యోగి మరణించాడు, మరో ముగ్గురు కూలీలు గాయపడ్డారు.

గూడ్సు రైలు ఎత్తుగా వున్న ఒకచోట మలుపు తిరుగుతుండగా ఆరు వ్యాగనులు పెనక్కువడిపోయాయి. పడిపోతున్న ఒకవ్యాగన్‌లోని ఇద్దుగురిలో ఒకరు దూకి నిరపాయంగా తప్పించుకున్నారు. తక్కిన నలుగురు గాయపడ్డారు. వారిలో ఒకరు ఆస్పత్రిలో చనిపోయారు.

మే
విడుదల!
ఉదయం ఆటలో
ప్రేమదాహ
అపూర్వ సంపుటకు
జాతీయ
ఉత్తమ
రాష్ట్ర
రాష్ట్రపతి
బంగారు
పతకం
కథానాయకుడు
రాజేంద్రకుమార్
కథానాయిక
వైజయంతి
కథానాయకుడు
శ్రీ రాజేంద్రకుమార్
కథానాయిక
శ్రీ